విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com


తీన్మార్ ప్రేరణ ప్రశ్న..

సమాజంలో అడుక్కునే వాళ్ళ పట్ల..
ఆనాధల పట్ల ప్రభుత్వాలు
పట్టించుకోవెందుకని..?
వారికి ఓటు ఉండదనా..?
వారు ఎవరినీ ప్రశ్నించరనా..



రెడ్డి. శేఖర్
ఎడిటర్,
తీన్మార్ దినపత్రిక


ములుగు | సంపుటి : 02 | సంచిక : 99 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 10 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


# పల్లెల్లో "దశాబ్ది ఉత్సవాలపై" విమర్శలు



## మొన్న భూపాలపల్లి, వరంగల్ జిల్లాల్లో రైతుల ధర్నాలు

నేడు జగిత్యాల చెరువులో నీళ్లు నింపుడు

ఏండమావిని తలపిస్తున్న "పథకాల" ఫలితాలు

పండగల పేరుతో ప్రజా ధనం వృధా..?

పనేమో కొంచెం.. ఘనతేమో ఘనం

వివరాలు 2లో..





తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు నిండుతున్న నేపథ్యంలో రాష్ట్రం ఆవిర్భావం నుండి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన విషయాలు తెలిసినవే.. ఇక మళ్ళీ రానున్న సాధారణ ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతున్న బిఆర్ఎస్ గత 9సంవత్సరాలలో ప్రవేశపెట్టిన పథకాలను, సాధించిన అభివృద్ధిని గుర్తుకు చేసుకుంటూ ప్రజల్లో మార్కులు కొట్టేయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహా కార్యక్రమమే ఈ దశాబ్ది ఉత్సవాలు, పండుగలు. ఐతే ఈ నేపథ్యంలో తెలంగాణాలో ఉత్సవాలు కొనసాగుతున్న సందర్బంగా పలు చోట్లలో రైతులు మరియు ప్రతిపక్షాల నుండి పనేమో కొంచెం.. ఘనతేమో ఘనమా అంటూ తీవ్రమైన అసంతృప్తి, విమర్శలు బహిర్గతమవుతున్నాయి. మొన్నటి వరకు భూపాలపల్లి, ములుగు, వరంగల్ జిల్లాలో మాత్రమే కాక తెలంగాణ రాష్ట్రంలో పలు చోట్లలో రైతులు రోడ్ల పైకి వచ్చి తరుగు పేరుతో.. కొనుగోళ్లలో.. మిలర్ల ద్వారా.. జరుగుతున్న అన్యాయాన్ని, వారి ఆవేదనలు వ్యక్తం చేస్తూ ధర్నాలు చేపట్టడం జరిగింది. ఇక ఈ సందర్భాల్లో కొన్ని చోట్లలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామ పంచాయితీల్లో రైతుల విమర్శలకు మధ్యన్తరంగా ఉత్సవాలు ఆగిపోయిన సంఘటనలు కూడా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసినదే.. ఇంక ఇప్పుడు ప్రస్తుతం చెరువుల పండుగ జరుగుతున్న నేపథ్యంలో జగిత్యా జిల్లాలో నీళ్ల లేని చెరువులో నీళ్లు నింపుతున్న సంఘటన వెలుగులోకి రావడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. పండగల పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారంటు స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.. పల్లెల్లో దశాబ్ది ఉత్సవాలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

- తీన్మార్ న్యూస్, జగిత్యాల



2లో

## త్వరలో తెలంగాణకు కొత్త పథకం రానుంది

ఇళ్ల స్థలాలు లేనివారికి కేసీఆర్ త్వరలో..?

ఎవరో అడిగారని కంటి వెలుగును ప్రవేశపెట్టలేదు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



2లో

## ఈ నెల 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా 933 కేంద్రాల ఏర్పాటు,

వెబ్సైటులో అందుబాటులో హాల్‌టికెట్లు



2లో

## తలసరి ఆదాయంలో తెలంగాణే నెంబర్ వన్ సీఎం కేసీఆర్

మంచిర్యాల జిల్లాలో పర్యటనలో భాగంగా వాఖ్యలు

## జిల్లాలో కేటుగాళ్ల కొత్త పద్ధతి

జింక మాంసం పేరుతో కుక్క మాంసాన్ని విక్రయం



2లో..



2లో..

## విద్యార్థులకు రాష్ట ప్రభుత్వం తీపి కబురు

జూన్ 20 నుంచి విద్యా దినోత్సవం

డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు ప్రంపిణీ

దాదాపు 32 క్యూలైన్ల ఏర్పాటు



2లో..

## లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

40 మందికి గాయాలు | ఇద్దరి పరిస్థితి విషమం

**హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** విజయవాడ 65వ జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం వద్ద విజయవాడ వైపు వెళ్తున్న కోదాడ ఆర్టీసీ డిపో బస్సు ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 40 మందికి గాయాలు అయ్యాయి. ప్రస్తుతం కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 20మందికి పైగా క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద ఘటనతో హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది.





## కాంగ్రెస్‌లో చేరికపై క్లారిటీ ఇచ్చిన పొంగులేటి

బీఆర్ఎస్ బహిష్కృత నేత ఎంపీ పొంగులేటి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్‌లోనే ప్రకటిస్తా...

నా అభిమానుల నిర్ణయమే నా నిర్ణయం

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ బహిష్కృత నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరికపై కొనసాగుతున్న ఆరోపణలకు తెర దింపే సమయం వచ్చిందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వాఖ్యలు చేశారు. అభిమానుల నిర్ణయమే.. నా నిర్ణయం అంటూ చెప్పకనే చెప్పేసినట్టేనా..? అంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రెండు లేదా మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో ఏ పార్టీలో చేరబోతున్నానేది హైదరాబాద్ లోనే ప్రకటిస్తానని కీలక వాఖ్యలు చేశారు. ఇక పొంగులేటి చేరికపై తెరపడినట్టే... మిగతా 2లో..

# పల్లెల్లో "దశాబ్ది ఉత్సవాలపై" విమర్శలు

**మొన్న భూపాలపల్లి,**
**వరంగల్ జిల్లాల్లో రైతుల ధర్నాలు**
**నేడు జగిత్యాల చెరువులో నీళ్లు నింపుడు**
**ఏండమావిని తలపిస్తున్న "పథకాల" ఫలితాలు**
**పండగల పేరుతో ప్రజా ధనం వృధా..?**
**పనేమో కొంచెం.. ఘనతేమో ఘనం**
**ఎండిన చెరువుల దగ్గర పండగలు ఎలా..!**
**ఇది ప్రజా ధనాన్ని వృధా చేయడం కదా..?**
**రైతు బంధు ఎవరికోసం..?**
**రుణమాఫీల సంగతేంటి..?**
**ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం**



**జగిత్యాల, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జగిత్యాలలో కొనసాగుతున్న చెరువుల పండుగలో భాగంగా పూర్తిగా ఎండిపోయి నెర్రలుబారిన చెరువులో నీళ్లు నింపుతున్న సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆ చెరువులో ఓ మూలన కొంత మేర మట్టితో కట్టలు కట్టి ట్యాంకర్లతో నీళ్లు తెచ్చి పోశారు. ఎందుకనంటారా.. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం పిలుపునిచ్చిన చెరువుల పండుగ కోసమే.. కళ తప్పిన ఆ చెరువులో తెచ్చి పోసిన కాసిన్ని నీళ్ల మధ్యే పండుగ కానిచ్చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి గ్రామంలోనిదీ దృశ్యం. ఇక ఇక్కడి స్థానికులు మరియు ప్రతిపక్ష పార్టీలు.. నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే తంతు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నదని ఈ సందర్భంగా రాష్ట్రంలో పలువురు సోషల్ మీడియాలో వ్యక్తపరుస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికీ రోడ్లు రాని పల్లెలు నీళ్ల లేని గ్రామాలు కరెంటు లేని ఇండ్లు ఎన్నో ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలలో కొన్ని ముఖ్యమైన పథకాలలో చూస్తే దళితుల కోసం ప్రవేశపెట్టిన దళిత బంధులో స్థానిక అధికార ప్రతినిధుల నుండి మొదలుకొని ఎమ్మెల్యే వరకు కమిషన్లు కట్టింగులు జరిగిన విషయాలు సంఘటనలు బహిర్గతమయ్యాయి. ఒక సందర్భంలో స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఇట్టి వాటిపై దృష్టి సారించి రికవరీ చేస్తామని ప్రకటించడం తెలిసిన విషయం కూడా తెలిసినదే. అంతేగాక ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చే చెక్కుల నుండి మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులనుండి కూడా ఇదే తథంగం నడుస్తున్నదని గ్రామాల్లో తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కాగా తెలంగాణలో రైతులను తీవ్ర అసంతృప్తికి దారి తీసిన ధరణి మరొకటి. కొత్త పింఛన్ల ప్రకటన లేదని, నిరుద్యోగ భృతి సంగతి ఏంటని, రైతులకు జరిగిన రుణమాఫీ ఎంత అని, రైతుబంధు ఎవరికోసం అని, మిషన్ భగీరథలో ఆలస్యాలు, నాణ్యతా లోపాలు గురించి అంతేకాక మరెన్నో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి రాష్ట్రంలో తీవ్రంగా చర్చ నడుస్తున్నది. ప్రవేశపెట్టిన పథకాలు ఎండమావిని తలపిస్తున్నాయి కానీ ఫలితాలు అంతంత మాత్రమే ఉన్నాయని కూడా విమర్శలు వస్తున్నాయి. ఇన్ని విమర్శలను తప్పించుకొని బిఆర్ఎస్ పార్టీ మరియు సంబంధిత నాయకులు ఏ విధంగా రాబోవు ఎలక్షన్లలో ఓట్లు అడగడానికి వస్తారని కూడా ప్రజలలో జరుగుతున్నాయి.





# కాంగ్రెస్‌లో చేరికపై క్లారిటీ ఇచ్చిన పొంగులేటి

**బీఆర్ఎస్ బహిష్కృత నేత**
**ఎంపీ పొంగులేటి కీలక వ్యాఖ్యలు**
**హైదరాబాద్‌లోనే ప్రకటిస్తా...**
**నా అభిమానుల నిర్ణయమే నా నిర్ణయం**

**(మొదటి పేజీ తరువాయి)**

**ఖమ్మం, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** బీఆర్ఎస్ బహిష్కృత నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ మార్పుపై 2, 3 రోజుల్లోనే తన నిర్ణయం ప్రకటిస్తానన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ పార్టీ మార్పుపై ఎక్కువ సమయం తీసుకోనని, అధికారికంగా హైదరాబాద్‌లోనే ప్రకటిస్తానని చెప్పారు. తాను ఓ పార్టీలో చేరతానని బీఆర్ఎస్ నేతలు ఊహించారని, మందు పార్టీలు, పండగ చేసుకున్నారని అన్నారు. నా అభిమానుల నిర్ణయమే నా నిర్ణయం అని స్పష్టం చేశారు. కార్యకర్తల సమక్షంలోనే కొత్త పార్టీలో చేరతానని చెబుతూ కాంగ్రెస్ లో చేరికపై పొంగులేటి పరోక్షంగా క్లారిటీ ఇచ్చారు.

అన్ని ప్రాంతాల్లో ఉండే మేధావులు, కవులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యమ నాయకులు, అన్నీ సంఘాల నాయకులతో వివరంగా, విపులంగా చర్చలు జరిపామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ నిర్ణయం తీసుకుంటే సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ఈ ప్రభుత్వాన్ని, ప్రజలను పట్టించుకోని సర్కార్‌ను ఇంటికి పంపిస్తుందో విశ్లేషించడం జరిగిందన్నారు. అందరి అభిప్రాయాలు సేకరించడానికి చాలా సమయం పట్టిందని అన్నారు. కాగా శుక్రవారం ఖమ్మంలో పొంగులేటి తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మొత్తం 10 నియోజకవర్గాల నుంచి నేతలు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొననున్నారు. ఇప్పటికే ఎస్ఆర్ కన్వెన్షన్ హాలుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సమావేశంలో పొంగులేటి తన భవిష్యత్ కార్యాచరణ, పార్టీ మార్పుకు సంబంధించిన స్పష్టత ఇవ్వనున్నారు.



# విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు

**జూన్ 20 నుంచి విద్యా దినోత్సవం**
**డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు**
**జూన్ 12 నుంచి తెలంగాణలో పాఠశాలల ప్రారంభం**

**హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వాలనే లక్ష్యంతో రాగిజావ అందించాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 20న నిర్వహించే విద్యా దినోత్సవం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పహారంగా రాగిజావ అందించనున్నారు. మరోవైపు, ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 16,27,457 మంది విద్యార్థులకు మూడేసి చొప్పున వర్క్ బుక్స్, ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న 12,39,415 మంది విద్యార్థులకు సబ్జెక్టుకు ఒకో నోటు పుస్తకం చొప్పున అందిస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డితెలిపారు. 1,600 పాఠశాలల్లో నిర్మించిన 4,800 డిజిటల్ తరగతులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 30 లక్షల మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించనున్నట్టు వెల్లడించారు. 26 లక్షల మంది విద్యార్థులకు రెండేసి జతల యూనిఫామ్‌లను అందిస్తామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కాగా, జూన్ 12 నుంచి తెలంగాణలో పాఠశాలల ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాఠశాలలు విద్యార్థుల కోసం ముస్తాబవుతున్నాయి. వినూత్న కార్యక్రమాలతో విద్యార్థులను ఆకట్టుకునేందుకు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు ముందుకు వస్తున్నారు.



## త్వరలో తెలంగాణకు కొత్త పథకం రానుంది

**ఇళ్ల స్థలాలు లేనివారికి కేసీఆర్ త్వరలో..?**
**ఎవరో అడిగారని కంటి వెలుగును ప్రవేశపెట్టలేదు | బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**

**నిజామాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** ఏ ప్రభుత్వంలో అయినా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు చూడలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ సంక్షేమ సంబరాల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి సంక్షేమ పథకాలకు ఎన్నో దేశ స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మహిళ బాధలను అర్థం చేసుకుని ఒంటరి మహిళలకు ఆసరా పథకం అందించారని తెలిపారు. రాష్ట్రంలో 33 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి డయాలసిస్ బాధితులను కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రైతులకు కేసీఆర్ అండగా నిలిచారని మావాడు కేసీఆర్ అని రైతులు అంటున్నారని అన్నారు. దేశంలోని రైతులు కేసీఆర్ పాలన తమకు కావాలని కోరుతున్నారని చెప్పారు. బీజేపీ సోషల్ మీడియాతో కాలం గడుపుతున్నారని తప్పుడు సంక్షేమ పథకాలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఇళ్ల లేనివారికి, ఇళ్ల స్థలాలు లేనివారికి కేసీఆర్ త్వరలో మంచి పథకం తీసుకురానున్నారని తెలిపారు. ఎవరో అడిగారని కంటి వెలుగును ప్రభుత్వం పెట్టలేదని కవిత పేర్కొన్నారు.

## ఈ నెల 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

**రాష్ట్రవ్యాప్తంగా 933 కేంద్రాల ఏర్పాటు | వెబ్సైటులో అందుబాటులో హాల్‌టికెట్లు**



**హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో సంవత్సరం పరీక్షలు జరుగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 933 కేంద్రాల్లో 2,70,583 మంది మొదటి ఏడాది విద్యార్థులు, 1,41,742 మంది రెండో ఏడాది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవనున్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లలో ఏవైనా తప్పులు దొర్లినట్లయితే విద్యార్థులు వెంటనే కాలేజీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారిని కలవాలని సూచించారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణే నెంబర్ వన్ : సీఎం కేసీఆర్

**మంచిర్యాల జిల్లాలో పర్యటనలో భాగంగా వాఖ్యలు**

**మంచిర్యాల, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** తలసారి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. అభివృద్ధి అన్ని ప్రాంతాలకు చేరాలనే కొత్త జిల్లాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంచిర్యాల కలెక్టరేట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ చాలా విషయాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితి ఎదుర్కొని ప్రగతి సాధించామని గుర్తుచేశారు. సంస్కరణలు అనేవి నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. కులవృత్తులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని కేసీఆర్ స్పష్టం చేశారు. మంచిర్యాల సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని కేసీఆర్ ప్రారంభించారు. నస్పూర్‌లో 26.24 ఎకరాల కేటాయించగా 2018 ఫిబ్రవరి 27న కేసీఆర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 50.20 కోట్ల వ్యయంతో మంచిర్యాల కలెక్టట్ సమీకృత కలెక్టరేట్ నిర్మాణం పూర్తయింది. ఏడాది కాలంలో పూర్తి కావాల్సి ఉండగా రకరకాల కారణాలతో ఆలస్యమైంది. ఇందులో కలెక్టర్ బంగ్లాతో పాటు రెండు అడిషనల్ కలెక్టర్, 8 మంది జిల్లా అధికారుల నివాసాలు ఉన్నాయి. కలెక్టర్ బంగ్లా పూర్తయి నివాసం ఉంటుండగా మిగిలిన అధికారుల నివాస గృహాలుపూర్తి కావాల్సి ఉంది. విద్యుత్ సరఫరాకు సమీపంలో 11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు ప్రసాదం పంపిణీ

**దాదాపు 32 క్యూలైన్ల ఏర్పాటు**

**హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు ప్రసాదం పంపిణీ ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేప ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేప ప్రసాద పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 175 ఏళ్ళ నుంచి బత్తిని కుటుంబ సభ్యులు ఆస్తమా భాదితులకు చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారన్నారు. నేడు ఉదయం 8 గంటల వరకు 24 గంటల పాటు చేప ప్రసాద పంపిణీ జరుగుతుందన్నారు. చేప ప్రసాదం పంపిణీ కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దాదాపు 32 క్యూలైన్లను ఏర్పాటు చేశామని, చిన్నపిల్లలకు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. చేప మందు కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉబ్బస వ్యాధిగ్రస్తులు ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానానికి చేరుకున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల నుంచి 10 అర్ధరాత్రి వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. అలాగే చేప మందు వచ్చే ప్రయాణీకుల కోసం 9, 10వ తేదీలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, ఎంజీబీఎస్, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి ప్రాంతాల నుంచి దాదాపు 50 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతల నుంచి 80 బస్సులు ఏర్పాటు చేశారు.

## జిల్లాలో కేటుగాళ్ల కొత్త పద్దతి

**జింక మాంసం పేరుతో కుక్క మాంసాన్ని విక్రయం**

**నిర్మల్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):** కేటుగాళ్లు కొత్త పద్ధతిలో ప్రజలను బురిడి కొట్టిస్తున్నారు. ఇందు కోసం ఎంతకైనా దిగజారుతున్నారు. నిర్మల్ జిల్లాలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కుక్కను చంపి జింక మాంసమంటూ విక్రయించడం స్థానికంగా కలకలం రేగింది. మేక మాంసం అయితే గుర్తుపడతారు. గోర్రె మాంసం అయితే తెలిసిపోతుంది. ఇంకేదైనా కొత్త జంతువు అయితే జనాలను బోల్తా కొట్టించవచ్చునని ఇద్దరు మోసగాళ్లు అనుకున్నారు. అప్పుడే వారి కన్ను కుక్కపై పడింది. వీధి కుక్క కంటే పెంపుడు కుక్క అయితే బెటర్ అనుకున్నారు. ఇంకేం పెంపుడు కుక్కను దొంగిలించారు. లక్ష్మణ్‌చందానగర్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. ఆనంద్ అనే వ్యక్తి పెంచుకుంటున్న కుక్కను పొట్టెపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాస్, వరుణ్ దొంగిలించారు. గుట్టుచప్పుడు కాకుండా చంపేశారు. పథకం పేరుతో చుట్టుపక్కల గ్రామాల్లో జింక మాంసం అని చెప్పి అమ్మారు. చుట్టూ అడవులు ఉండే సరికి నిజంగానే జింక మాంసం అనుకుని చాలా మంది కొనుక్కున్నారు. అయితే కుక్క యజమాని ఫిర్యాదుతో వారి బాగోతం బయటపడింది. పోలీసులు సీసీ కెమెరాను పరిశీలించి ఇద్దరు వ్యక్తులు కుక్కను అపహరించినట్లు గుర్తించారు, నిందితులను పట్టుకుని విచారణ చేపట్టారు. మరోవైపు కుక్క మాంసం తిన్నవాళ్లంతా తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు.



# దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృధా

- రాజన్న రాజ్యం వైఎస్సార్ సీపీ తోనే సాధ్యం
- వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి




**సూర్యాపేట టౌన్, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృధా చేస్తుందని రాబోయేది తెలంగాణలో రాజన్న రాజ్యమేనని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సూర్యాపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ పిట్టా రాంరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ని పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా పరిశీలకులు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు అనేవి10 సంవత్సరాలు పూర్తి అయినా తర్వాత నిర్వహించాలి కానీ, 9 సంవత్సరాలకే నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో 500 కోట్లు ఎన్నికల ప్రచారం ఆర్భాటంగా ఇరవై రోజుల పాటు నిర్వహిస్తున్నారని ఏమి సాధించారని ఉత్సవాలు సిఎం కెసిఆర్ నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు ఉన్నప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఆరోగ్యశ్రీ, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఐకేపీ, పిఏసిఎస్ కేంద్రాల్లో రైతులు పండించిన వరిధాన్యం, విషయంలో తరుగు, తాలు పేరు తో రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ వరి పంటను విక్రయించి నెలలు, రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఖాతాల్లో జమ కావడం లేదని తెలిపారు. ఖాళీగా ఉన్న లక్షా తొంభై వేలు ఉద్యోగాలు భర్తీ చేయకుండా వందలాది మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, బంగారు తెలంగాణ కాకుండా బతుకులేని బానిస తెలంగాణ గా మారుస్తూ వారి కుటుంబాన్నే బంగారు తెలంగాణ గా మారుస్తున్నారని ఆక్షేపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు మిగులు బడ్జెట్ ఉంటే ప్రస్తుతం అప్పుల రాష్ట్రంగా మార్చారని ధ్వజమెత్తారు. భారాస ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అని, అవినీతి అరాచకం పాలనను చరమగీతం పాడేందుకు నాటి రాజన్న రాజ్యం తరహాలో తెలంగాణ లో వైఎస్సార్ పోటీ అధినేత్రి వైఎస్ షర్మిల నాయకత్వంలో తెలంగాణ లో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ను సాగనంపేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ప్రజా సంఘాలు ఉద్యమం శక్తులు కలిసి పనిచేశాయని అదే తరహాలో కలిసి వచ్చే పార్టీలతో వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. షర్మిల సారధ్యంలో రాష్ట్రంలో 3900కిలోమీటర్ల పాదయాత్ర ను విజయవంతంగా పూర్తి చేసిందని ప్రజల మద్దతు, ప్రజాదరణ కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కలిసి వచ్చే పార్టీలతో కేసీఆర్ గద్దె దించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్రంలో, సూర్యాపేట నియోజకవర్గం లో పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని స్థానికునిగా తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు దేగల రమేష్ నాయుడు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గోరెంట్ల సంజీవ, మైనార్టీ విభాగం నాయకులు ఎండీ రఫీ, పట్టణ యూత్ విభాగం నాయకులు సతీష్, వీర బోయిన వేణు, శాంతి కుమార్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సహజ ప్రసవాలు ఆరోగ్య దాయకం

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం
- వైద్య ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**సూర్యాపేట టౌన్, జూన్ 09(తీన్మార్ న్యూస్):**



సూర్యాపేట జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సూర్యాపేట జిల్లా పరిధిలోని సూపర్వైజర్లు, పల్లె దవాఖాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ శతాబ్ది ఉత్సవాలు ఈనెల 14వ తారీఖున నిర్వహించుకుంటున్నామని ఉత్సవాలను అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో పల్లె దవాఖానాల ఘనంగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు నియోజకవర్గాలలో నలుగురు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని శాఖల సమన్వయంతో వైద్య ఆరోగ్య దినోత్సవ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని అన్ని గ్రామాలలో సహజ ప్రసవాల పై అవగాహన పెంచాలని అన్నారు. తల్లి పిల్ల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి అని అన్నారు. ఆరోగ్యం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు . ప్రజలు పల్లె దవాఖానాల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ సాహితి, జిల్లా ఆసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ నాజియా, భాస్కర్ రాజు, సైదులు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి

- పలువురు ప్రముఖులు పెద్దలు







**రాజాపేట, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సట్టు తిరుమలేశ రజనిల ఏకైక కుమార్తె వసుంధర శ్రీనివాస్ వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు. శుక్రవారం రాజాపేట లో చలిమిడి ఫంక్షన్ హాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కాలే సుమలత, పడాల శ్రీనివాస్, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, ఆర్కాల గాళ్ రెడ్డి, జెడ్పిటిసి చామకూర గోపాల్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, ఉమ్మడి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి బొడ్డుల నగేష్ కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు టిఆర్ఎస్ నేత మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు పిస్కే నర్సింగరావు, రాజపేట సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, బిఆర్ఎస్ రాజపేట మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, ఎర్ర గోకుల జస్వంత్, రేగు సిద్ధులు, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, టిఆర్ఎస్ మండల పార్టీ రాజపేట అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, బెదిద వీరేశం, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, అధికారులు ఉద్యోగులు సర్పంచులు, ఎంపీటీసీలు, జర్నలిస్టులు, తోటి స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులు, ఆప్తులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురిని సట్టు తిరుమలేశ షాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ మొదటి స్థానంలో నిలుస్తుంది
- రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట టౌన్, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

సాధించి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజారంజన పాలన అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సుమంగలి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ సంబురాలు వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగని అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధించు కొనే తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల అభిరుచి మేరకు అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకుల పాలనలో అనేక రంగాలు ప్రజలు ఎంతో నష్ట పోయాయని విద్యుత్, సాగు నీరు, తాగునీరు, అందక అష్ట కష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ఉన్నత మైన ఆలోచనలతో ప్రజలకు ప్రజారంజన పాలన అందిస్తున్నామని అన్నారు. ప్రధాన మంత్రి రాష్ట్రంలో కూడా ఇప్పటికి విద్యుత్ 6 గంటలు, పింఛన్లు, సాగునీరు, త్రాగునీరు అందించలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. తెలంగాణలో రైతు బంధు, దళిత బంధు, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, గృహాలకు, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అలాగే రైతాంగానికి ఉచితంగా నిరంతర విద్యుత్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలో గత పాలకుల పాలనలో విద్యుత్ సరిపడలేక, సాగునీరు, త్రాగునీరు అందక రైతుల ఆత్మహత్యలు, అరణ్య రోదనలు వర్ణనాతితమని ఆ రోజులను గుర్తు చేశారు. 2014 తర్వాత జిల్లాలో దాదాపు రూ. 34 వేల కోట్ల రూపాయలతో ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను అందించామని అన్నారు. నెర్రె బారిన నెలలలో కాళేశ్వరం నీటితో పుష్కలంగా రైతాంగానికి సాగునీరు అందించి జిల్లాలో పంట సాగు లో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టమని అన్నారు. సీఎం కేసిఆర్ రైతు సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని రైతు బంధు, రైతు బీమా, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అనుకున్న సమయానికి అందిస్తున్నని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ ద్వారా ద్వారా రూ. 5 లక్షల నిధులతో సూపర్ మార్కెట్, ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చికెన్, మటన్, టిఫిన్ హోటల్ లను పెట్టుకునేందుకు చెక్కులను అందచేశారు. అదేవిదంగా బిసి కులాలకు చెందిన కుల వృత్తులకు నూరు శాతం సబ్సిడీతో లక్ష చొప్పున 6 గురు లబ్ధిదారుకు చెక్కులు అందజేశారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన 215 మందికి కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం ద్వారా లబ్ధిదారులకు రూ. 2 కోట్ల 16 లక్షల విలువగల చెక్కులను మంత్రి ఈ సందర్బంగా అందచేశారు. అనంతరం కులాంతర వివాహం, దళిత బంధు, కల్యాణ లక్ష్మీ ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులతో సభా వేదిక పై నుండి మాట్లాడించారు. సభలో తెలంగాణ సాంస్కృతిక సరాధులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమలపై పాటల అలరింప చేశారు. ఈ కార్యకమాంలో జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్, ఆదనవు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, సూర్యాపేట జెడ్పిటిసి జిడి బిక్షం, జడ్పీ సీఈఓ సురేష్ కుమార్, డిటిడిఓ కొమ్ము శంకర్, డిఎస్పి నాగభూషణం, ఎంపీపీలు రవీందర్, నెమ్మాది బిక్షం, కుమారి, జడ్పీటీసీ లు, సర్పంచులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మహాసభ విజయవంతం చేయాలి

- ఇంజ మహేష్ మాదిగ



**రాజాపేట, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 11న యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ జరుగుతుందని, ఈ సభకు ముఖ్యఅతిగా సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, అందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని, సభను చేయాలని, ఎంఈఎఫ్ రాజపేట. ఇంజ మహేష్ మాదిగ, కాల్వపల్లి. గ్రామంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో, ఇంజ స్టీవెన్, శ్రీరాములు, ఇంజ బాబు, చేర్యాల నాగయ్య, చేర్యాల నరేష్, ఇంజ రాజు, ఇంజ ఏసు. తదితరులు పాల్గొన్నారు.

## చేపల ఆహార దినోత్సవంలో భాగంగా చేపల పెంపకంపై అవగాహన కార్యక్రమం






**సూర్యాపేట టౌన్, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

చేపల ఆహార దినోత్సవం లో భాగంగా రెండో రోజు శుక్రవారం సాంకేతిక సమావేశం మత్స్యశాఖ జిల్లా అధికారి రూపేందర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మత్స్య పరిశోధన కేంద్రం పాలేరు అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ఔత్సాహికులకు చాపల పెంపకం యాజమాన్య పద్ధతిలో వ్యాధులు నివారణకై అవగాహన కల్పించారు. ఎస్బీఐ రీజినల్ మేనేజర్ జ్యోతిలక్ష్మి హాజరై మత్స్యకారులు మత్స్య రైతులకు మంజూరు చేసే రుణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, ఔత్సాహికులు, మత్స్య రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్ పాసులు అందజేసిన సర్పంచ్ రాయబారపు స్వాతి

**కూసుమంచి, జూన్ 09 (తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండలం జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామంలో శుక్రవారం దివ్యాంగులకు ఉచిత బస్ పాసులు సర్పంచ్ రాయబారపు స్వాతి రమేష్ అందజేశారు. మండల పరిధిలోని శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దివ్యాంగులకు రాయితీతో కూడిన ఉచిత బస్ పాసులను స్థానిక గ్రామంలో ఉన్న దివ్యాంగులు అందరికీ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయబారపు స్వాతి రమేష్, ఉప సర్పంచ్ తంగెళ్ల ఉమా లక్ష్మణ్, ఎంపీటీసీ కందుల వెంకటనారాయణ, వార్డు మెంబర్స్ కోడి రెక్క కవిత, జేట్టి స్వప్న, గంటా వెంకటేశ్వర్లు, కో ఆప్షన్స్ సభ్యులు కుడితేటి నాగరాణి, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క

**ములుగు, జూన్ 09 (తీన్మార్ న్యూస్):**

ములుగు జిల్లాలో శుక్రవారం ములుగు మండలం ఇంచేర్ల గ్రామానికి చెందిన సహకార సంఘం డైరెక్టర్, ఒజ్జల రవి కూతురి వివాహానికి, జగ్గన్న పేట గ్రామం చిన్న గుంటూరు పల్లి గ్రామానికి చెందిన కొత్త పెల్లి సాంబయ్య కుమారుడి రిసెప్షన్ కు, ములుగు పట్టణంలోని మాధవరావుపల్లి గ్రామానికి చెందిన బాధావత్ మోతి లాల్ కుమారుడి రిసెప్షన్ కు, ములుగు పట్టణ కేంద్రానికి చెందిన ఒజ్జల ఓదెలు కూతురి సారీ ఫంక్షన్ కు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# యాదగిరిగుట్ట డిపోలో విలేజ్ బస్సు ఆఫీసర్ కార్యక్రమానికి శ్రీకారం

- ప్రారంభించిన యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ శివశంకర్ గౌడ్





**యాదగిరిగుట్ట, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ నూతన వరవడులు సృష్టిస్తున్నారు. ఆర్టిసి ని ప్రజలకు చేరువ చేసే కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఆర్టిసి లోని అన్ని డిపోలలో విలేజ్ బస్ ఆఫీసర్ వినూత్న ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, యాదగిరిగుట్ట డిపోలో కూడా ఈ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ శివ శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనముగా ఎన్నికైన విలేజ్ బస్ ఆఫీసర్ లకు కిట్లను అందజేసినారు. ఈ కిట్ నందు సంస్థ ద్వారా ఒక టీ షర్ట్, బ్యాగ్, కరదీపిక ఉంటుంది. విలేజ్ బస్ ఆఫీసర్ గా ఎన్నికైన వారు వారి పరిధిలో గల గ్రామాలు, మండల కేంద్రాలు మరియు పట్టణాలలోని గ్రామస్తులు అధికారులతో ప్రతి నెల రెండు మూడు పర్యాయములు మీటింగ్ లను ఏర్పాటు చేసి, గ్రామాలలోని సమస్యలను తెలుసుకొని వాటిని డిపో అధికారులకు తెలియ చేస్తారని చెప్పారు. గ్రామం లో గల స్కూల్, కాలేజ్ విద్యార్థుల వివరాలు, సీజన్ టికెట్ తీసుకొని ప్రయాణించే గ్రామస్తుల వివరాలు, దివ్యాంగుల వివరాలు గ్రామాలలో జరిగే పెళ్ళిళ్ళు, విహారయాత్రలు చేసే వారి వివరాలు ముందుగానే తెలుసుకొని వారికి బస్సులు అద్దెకు ఇవ్వటం, ప్రత్యేక బస్సులు నడపటం లో కృషి చేయాలి గ్రామస్తులకు సహకరించాలన్నారు. యాదగిరిగుట్ట డిపో లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ శివశంకర్ గౌడ్ నూతనముగా ఎన్నికైన విలేజ్ బస్ ఆఫీసర్ లకు ఉద్యోగులకు అమూల్యమైన విషయాలను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ హుస్సేన్, అసిస్టెంట్ ఇంజనీర్ హన్మానాయక్ డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# అశోకనగర్‌లో ఫ్రైడే డ్రై డే ప్రోగ్రామ్

- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్



**రాజోలి, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

మండల పరిధిలోని పెద్ద తాండ్ర పాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ గ్రామం లో శుక్రవారం నాడు ఫ్రైడే డ్రై డే ప్రోగ్రామ్ ను నిర్వహించారు. గ్రామం లో ప్రతి ఇంటింటికీ తిరిగి ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ మాట్లాడుతూ వారానికి ఒక సారి ఫ్రైడే డ్రై డే ను పాటించాలని అన్నారు. ఇళ్ళ లో ఉన్న డ్రమ్ములను, సిమెంట్ గచులను, బిందెలను, వాటర్ ట్యాంక్ శుభ్రంగా కడగాలి అని ఆయన అన్నారు. ఆరిన తరువాత తిరిగి నీరు నింపుకోవాలి అని ఆయన మాట్లాడుతూ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలను దూరం చేయవచ్చని తెలిపారు. మురికి కాలువలో చెత్త చెదారం తొలగించాలని, కుళాయి కనెక్షన్లు దగ్గర నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. ఆరోగ్య సూత్రాలను అనుసరించి నడుచుకోవాలని అని ఆయన అన్నారు. ఇంటిముందు, రోడ్ల పక్కన ఉన్న గుంతలను మట్టితో పూడ్చి వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, జిల్లా టిబి కో ఆర్డినేటర్ శాదిక్, గురుబాశయ్య, ఆశా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన ప్రియదర్శిని మేడి





**నార్కట్ పల్లి, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

మండలంలోని ఏపీ లింగోటం శివారులో జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నకిరేకల్ లో బీఎస్పీ మీటింగ్ ముగించుకొని చిట్యాల కు వచ్చే క్రమంలో బస్ ప్రమాదం కి గురికాగా అటు వైపు వెళ్తున్న బిఎస్పి ప్రచార వాహనంలో క్షతగాత్రులను కామినేని హాస్పిటల్ కి తరలించారు. చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి శుక్రవారం పరామర్శించారు. శుక్రవారం కామినేని హాస్పిటల్ కు వెళ్లి అక్కడ వైద్య బృందాన్ని ఎప్పటికప్పుడు క్షతగాత్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. అనంతరం వైద్యులను మంచి వైద్యం అందించాలని వారిని ఆమె కోరారు. అనంతరం వారు మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రామన్నపేట కు చెందిన విఓఎ, అంగన్వాడీ, ఆశా వర్కర్లలను నకిరేకల్ లో మీటింగ్ వుంది అని పిలిచి ఈ ప్రమాదానికి కారణమైయ్యారని దుయ్యబట్టారు. ప్రభుత్వం కొత్త వారిని రిక్రూమెంట్ చేసుకోక పాతవారికే డబల్ డ్యూటీ వేయడం వల్ల వాళ్లకు నిద్ర సరిపోక ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. పేద ప్రజల ప్రభుత్వానికి లెక్క లేదా అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఆర్టీసీలో కొత్త వారిని రిక్రూమెంట్ చేసుకొని ఎంప్లాయిస్ మీద భారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కూమర్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, మల్లేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో సంక్షేమం.. ప్రతి మోమున సంతోషం





- కేసీఆర్ ను దేశం కోరుకుంటుంది
- అన్ని వర్గాల ప్రజలకు అండ కేసీఆర్ సర్కారు
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన తెలంగాణ సంక్షేమ దినోత్సవ కార్యక్రమం వరంగల్ గవిచర్ల రొడ్డు లోని జిఎం గార్డెన్స్ లో అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి చావు వరకు వెలికి తెలంగాణ తెచ్చారు. కేసీఆర్ యావత్తు తెలంగాణను కేసీఆర్ ఒక్కతాటిపై తీసుకొచ్చి సకల జనులు సమ్మెలో అన్నిరంగాల ప్రజలు పాల్గొని తెలంగాణను సాదించుకున్నామన్నారు. 67సం రాలు కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు పాలించారు. కానీ ఆనాడు కేసీఆర్ ఇస్తున్న 2016 పెన్షన్ లేదు, గొర్రెల పంపిణీ, కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ లాంటి మరెన్నో పథకాలు నాటి పాలకులకు ప్రజలకు అందించడం చేతకాలేదు కనీసం ఆలోచన కూడా రాలేదన్నారు. తెలంగాణ సర్కారు కేసీఆర్ అన్ని వర్గాలకు వారికి అండగా ఉంటున్నారు. చేతి వృత్తులు చెనుకొనే 16కులాల వారికి లక్ష రూపాయలు అందించబోతుంది, సిఎంఆర్ఎఫ్ ద్వారా పెదలను గొప్పగా ఆదుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలో 2వేల ఇండ్లు నిర్మించాం అతి త్వరలో అర్హులైన పేదలకు అందిస్తామన్నారు. గృహలక్ష్మి, చేనేత, ఒంటరి మహిళ, రైతన్నలకు రైతు బంధు లాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను కేసీఆర్ పేద ప్రజలను అందిస్తున్న ఏకైక సర్కారని తెలియజేశారు. కేసీఆర్ సంక్షేమ పథకం లేని ఇల్లు లేదుని గుర్తు చేశారు. నేడు ఈ వేదికపై 95 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాధిముబారక్ చెక్కులు అందిస్తున్నాం, కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి లబ్ధిదారులు అందరూ ప్రజలు వివరించాలి, పేద బిడ్డల పెళ్లిళ్లకు నా శక్తీ మేర ఎంతో కొంత సహాయం చేస్తున్న కానీ లక్ష రూపాయలు అందిస్తున్న మనసుగళ్ళ ముఖ్యమంత్రి కేసీఆర్, కేసీఆర్ నాయకత్వాన్ని కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశం కోరుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అభివృద్ధి సంక్షేమ పనులు ఇతర రాష్ట్రాలు కోరుకుంటున్నాయ్ అంటే మన రాష్ట్రం కేసీఆర్ నాయకత్వనా ఎంత గొప్పగా ముందుకుపోతుందో అర్థం చేసుకోవచ్చు, మన రాష్ట్ర రైతుల గోస తీర్చి అన్నపూర్ణగా మార్చిన కేసీఆర్ వెంట నడవాలని ఇతర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం 67 సంవత్సరాలు పాలించిన నాయకులకు ఎందుకు చేతకాలేదు ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేదు అట్లాంటోళ్లు మనకు ఎందుకు.. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. నిధులు నియమాకాలు అన్ని ఆంధ్రల్లో దోచుకొని పోయిర్రన్నారు. అందుకే ప్రత్యేక రాష్ట్రం కోరుకుని సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ చేసుకున్నామన్నారు. పెదలను గొప్పగా ఎదిగే విదంగా చేసి ఓరుగల్లు ప్రజలు శభాష్ అనేలా చేస్తామన్నారు. నియోజకవర్గంలో 39వేల మందికి పెన్షన్ అందిస్తున్నాం, 3800కోట్లతో నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. హాస్పిటల్, బస్ స్టేషన్, కలెక్టరేట్ తెచ్చుకున్నాం వాడవడన సిసి రోడ్లు ఎసినం గొప్పగా నియోజకవర్గాన్ని తీర్చిద్దుతున్నామన్నారు. 20వ తేదీలోపు కుల వృత్తులకు అందిస్తున్న ప్రోత్సాహకం కోసం అందరూ అప్లై చేసుకోవాలని, ఆర్థికంగా ఆదుకుంటున్న గొప్ప ప్రభుత్వం తెలంగాణ సర్కారు, నాడు తెలంగాణ ఎట్లా ఉంది నేడు ఎట్లా ఉంది అనేది మనమందరం బేరీజు వేసుకోవాలి చర్చ జరపాలి, 90శాతం నిరుపేదలకు ఉన్న తూర్పు నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నాం, రానున్న రోజుల్లో రింగ్ రోడ్డు చుట్టూ ఐటి కంపెనీలు ఏర్పాటు చేస్తాం. సంక్షేమంతో లక్షలాది కుటుంబాలు తెలంగాణలో బాగుపడ్డాయి చాలా సంతోషంగా ఉంది, ఇంత గొప్పగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ ని కాపాడుకుందాం తదనంతరం నియోజకవర్గానికి చెందిన 95 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాధిముబారక్ చెక్కులు, 82 మంది మైనారిటీ లోన్స్, 70మందికి సిఎం సహాయనిది, 24 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీఎం మసూద్, స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, ఆర్డీవో మహేందర్, నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, చేర్మెన్స్, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సంబంధిత శాఖ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, ఆర్పీలు అంగన్వాడీలు, ప్రభుత్వ మద్దతు దారుకు, సంక్షేమ లబ్ధిదారులు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులను తన ప్రచార వాహనంలో ఆసుపత్రికి తరలించిన ప్రియదర్శిని మేడి





**నార్కట్ పల్లి, జూన్ 09(తీన్మార్ న్యూస్):**

బహుజన్ సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ఔదార్యాన్ని ప్రదర్శించారు. నకిరేకల్ నియోజకవర్గం, నార్కట్ పల్లి మండలం, ఏపీ లింగోటం దగ్గర ఆర్టిసి బస్ రోడ్డు వేమ్మటి చెట్లకి నీళ్లు పొసే వాహనాన్ని ఢీకొనగా నకిరేకల్ నుంచి చిట్యాల వెళ్లే క్రమంలో తన ప్రచాన వాహనంలో ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. సకాలంలో వారిని ఆసుపత్రిలో చేర్చడంలో సహకరించారు. క్షతగాత్రులకు సకాలంలో వైద్యం లభించేలా ఆమె చర్యలు తీసుకోగలిగారు.

# జాంబ పురాణం పుస్తకావిష్కరణ

- జగమంత ఒకటే అనే తత్వంతో రూపొందినది జాంబపురాణం
- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ వీసి తంగేడ కిషన్ రావు



**వరంగల్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):**

జగమంత ఒకటే అనే తత్వంతో రూపొందించిన జాంబపురాణం అస్పృశ్యత అసమానతలు లేని సమాజాన్ని సంస్కరించడానికి మాదిగలు, మాదిగ అశ్రీత కథకులు ఎక్కు పెట్టిన ఆయుధమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య తంగేడ కిషన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయం విసి చాంబర్లో వరంగల్ కు చెందిన డాక్టర్ నోముల రాజు రాసిన జాంబపురాణం పరిశోధన గ్రంథం వివిధ కథకుల కథలు-తులనాత్మక అధ్యయనం అనే జాంబపురాణం పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విసి తంగేడు కిషన్ రావు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య కిషన్ రావు మాట్లాడుతూ ఈ తెలుగు నేల పై ఈనాటికీ వ్యక్తిగత విలువలకై, సమ సమాజం కై జాంబ పురాణం పోరాడుతూనే ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా సమాజ ఉన్నతి కోసం తన రచనలు కొనసాగించాలని రచయిత నోముల రాజును అభినందించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్ మాట్లాడుతూ జాంబ పురాణం సిద్ధాంత గ్రంథం తన పర్యవేక్షణలో వచ్చిందని జాంబవంతునికి దేవ, దానవ, యక్ష, కిన్నెర, కింపురుష, నాగ, గరుడ మొదలైన జీవరాశుల పుట్టుకకు గల సంబంధాలు విలువలు తెలిపే విలువైన పుస్తకమని, సమస్త మానవులకి, దేవుడికి గల సంబంధం బాంధవ్యాలను ఇందులో వివరించిన రాజు అభినందనీయుడని, అతను చేసిన కృషి గొప్పదని అన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కోట్ల హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ విభాగం ప్రత్యేక అధికారి ఆచార్య నిరీక్షణ బాబు, విశ్రాంత ఆచార్యులు కే మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి నిధులతో గన్యాతండాలో బోరు

**కూసుమంచి, జూన్ 09 (తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండలం లింగారంతండా శివారు గ్రామ గన్యా తండాలో జడ్పిటిసి నిధులతో శుక్రవారం బోరు వేపించారు. బోరులో నీరు పడడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత చాలా కాలం నుంచి మంచి నీళ్లు లేక గ్రామస్తులు అవస్థలు పడుతున్న విషయం తెలియడంతో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పిటిసి నిధులనుంచి జడ్పిటిసి ఇంటూరి బేబీ శేఖర్ గన్యతండకు బోరు కేటాయించిన కేటాయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, జడ్పిటిసి ఇంటూరి బేబీ శేఖర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ నాగేశ్వరావు, ఎంపీటీసీ బారి తిరుపమ్మ మల్సూర్ ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కిన, వార్డు సభ్యుడు వద్యా బాలకృష్ణ, గుగులోత్ దీపల, గ్రామ శాఖ అధ్యక్షులు వద్యా రామూర్తి, గ్రామ సెక్రెటరీ నర్రా స్రవంతి, బానోత్ వాచ్య, గుగులోత్ వెంకన్న, తావు, గూగుల్ మాన్న, రాంబాబు, మహేందర్, రవికుమార్, భద్రం నాయక్ పాల్గొన్నారు.



# సంక్షేమంలో తెలంగాణ అగ్రగామి

**ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

**ఖమ్మం రూరల్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):**

సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో పల్లెగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేడుకలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందాళ, ఖమ్మం జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని , కుటుంబంలో ఎవరికో ఒకరికి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు ఉన్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పార్టీలకతీతంగా అందజేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో సుమారుగా 46 వేల మందికి ఆసరా పెన్షన్లు, 13000 మందికి కళ్యాణ లక్ష్మి, పదివేల మందికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో అర్హులైన లబ్ధిదారులు గుర్తించి సంక్షేమ పథకాలను అందించడంలో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గొర్రెల పంపిణీ, సిఎంఆర్ఎఫ్ చెక్ లను ఎమ్మెల్సీ తాత మధుతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మరికొన్ని వ్యాఖ్యలు చేశారు. నేను సాధారణంగా హంగు ఆర్భాటాలకు ప్రచారాలకు దూరంగా ఉంటానని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాలలో చేసిన దానాలు పనులను విస్తృతంగా ప్రచారం చేసుకోవలసిన పరిస్థితి ఉందని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రెండు మండలాలలో గుర్తించినట్టు మరో రెండు మండలాలలో త్వరలోనే గుర్తించి జర్నలిస్టులకు అందిస్తామని అన్నారు. డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి



శేఖర్, ఎంపీపీలు బెల్లం ఉమా, భానోత్ శ్రీనివాస నాయక్, బోడ మంగీలాల్, రూరల్ మండలం బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన







● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఘనత సిఎం కేసీఆర్ దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దామెర మండలం ఏ. ఎన్.ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ సంక్షేమ సంబురాల్లో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు వచ్చాక పరిస్థితులను ప్రజలు గమనించాలి. ముఖ్యంగా యువత తెలుసుకోవాలి. ఆనాడు పల్లెల్లో కరెంటు ఉంటే వార్త నేడు కరెంటు పోతే వార్త కేసీఆర్ ముందుచూపు ఆలోచనతో నేడు రాష్ట్రంలో 24గంటల కరెంటు అందిస్తున్న ఏకైక సిఎం కేసీఆర్ అన్నారు ఆనాటి ఆంధ్ర పాలకులు కుట్ర పూరితంగా మన ప్రాంత నిధులు మళ్లించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావడం మన అదృష్టం, రాష్ట్ర ఏర్పాటు తర్వాత పెంచిన ఆసరా పెన్షన్లు పారదర్శకంగా అందిస్తున్న ఘనత కేసీఆర్ది, నేడు రాష్ట్రంలో పేదింటి ఆడపడుచు పెళ్లికి రూ. 100116/- అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ది. మన ప్రాంతంలో అడుగంటిన నీటిని మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పునరుద్దరణ చేసి తెలంగాణలో జలకళ పెంచిన ఘనత కేసీఆర్ది. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో తెలంగాణ సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. కనుమరుగవుతున్న కులవృత్తులు ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. వ్యవసాయం దండగ అన్న గతపాలకులకు చెంప పెట్టుగ నేడు వ్యవసాయాన్ని ఒక పండుగల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ది అన్నారు. రైతుల అభివృద్ధికి రైతు భీమ,రైతుబంధు,ఉచిత కరెంట్ అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానిదన్నారు. గృహలక్ష్మి పథకంలో సొంత జాగ కలిగి ఉన్న ప్రతివారికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. నేడు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందిస్తున్న ఘనత మన సిఎం కేసీఆర్ది అని అన్నారూ. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవని అన్నారు. మహిళల భద్రతకు షీ టీమ్స్,వారి అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పల్లెలలను గతంలో పట్టించుకున్న వారులెరన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ద శుక్ల, డిఆర్డిఓ శ్రీనివాస్, పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాల ఎంపిపి లు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపిటిసిలు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కమిషనర్, జిడబ్ల్యూఎంసి కార్పొరేటర్లు, మార్కెట్, సొసైటీ చైర్మన్లు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, రైతుభంధు కన్వీనర్లు, ఐసిడిఎస్, ఐకెపి, మహిళ సంఘాలు, బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

● నివాస స్థలాల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు నివాస ఇళ్ల పట్టాలను దామెర మండల కేంద్రంలో అందజేశారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న జీవితాలు బాగుపడాలనే ఉద్దేశంతో ఉచిత నివాస పట్టాలను అందజేస్తున్నామని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కుల వృత్తులకు ఆర్థిక సహాయం ఒక లక్ష రూపాయల చెక్కులను లబ్ధిదారులకు దామెర మండల కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

● జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్



ములుగు, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు ఆయన డ్రైవర్ ఎంపర్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రూ. 8,50,000/- రూపాయలతో ఎస్కే గౌస్ అనే లబ్దిదారునికి జిల్లా మైనార్టీ శాఖ నుండి విడుదలైన సబ్సిడి చతుర్ చక్ర వాహనాన్ని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ జిల్లా మైనార్టీ అదికారి జశ్రోన్ కుమార్, ఆ శాఖ అధికారులతో కలిసి జడ్పీ కార్యాలయ ఆవరణలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ వెంట ములుగు, ఏటూరునాగారం బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, గడదాసు సునీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజా పాషా, జిల్లా ఎంపిటిసిల ఫోరం అద్యక్షుడు పోరిక విజయ్ రాం నాయక్, కోగిల మహేష్, బైకాని సాగర్, చిన్ని కృష్ణ, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, హజార్, రాజా హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ జగదీష్



వెంకటాపూర్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు చింతి రెడ్డి అనూజ్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులైనారు. కాగా శుక్రవారం 5వ రోజు కార్యక్రమంలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మీయులు కాలం చేస్తే కుంగిపోకుంట మనోధైర్యంతో ముందుకు సాగాలని జడ్పీ చైర్మన్ జగదీశ్వర్ అన్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి గ్రంధాలయ చైర్మన్ గోవింద నాయక్ జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి ములుగు జడ్పిటిసి సకినాల భవాని స్థానిక సర్పంచ్ ప్రసాద్ రెడ్డి. సీనియర్ నాయకులు భాషా వేణి నిరంజన్ తుమ్మ మల్లారెడ్డి మూడు తన పల్లి మోహన్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీకొని నూతన మృతి

మహబూబాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

అతివేగం ఓ నూతన దంపతుల ప్రాణాలు తీసిన ఘటన మరిపెడ మండల పరిధిలో చోటుచేసుకుంది.మరిపెడ పోలీసుల వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచెర్ల గ్రామ పరిధిలోని పెట్రోల్ బంకు సమీపంలో హైదరాబాదు నుండి మండల కేంద్రానికి యమహా బైక్ పై వస్తున్న తునగరి.నారాయణ(27) అతని భార్య అంజలి(22)లను ఎదురుగా వస్తున్న ఖాళీ ఇసుక లారీ ఢీకొనడంతో స్పాట్లోనే భార్యాభర్తలిద్దరూ చనిపోయారు. ఇదిలా ఉండగా అంజలికి గత రెండు నెలల క్రితం వివాహం జరగడం భర్త హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తూ ఉండటం అత్తగారింటికి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరగడంతో బంధువులు మునిగిపోయారు.

## శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్‌లో పిల్లలను చేర్పించకండి

● విద్యార్థి, యువజన, ప్రజా, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్

మక్తల్ జూన్ 09 (తీన్మార్ న్యూస్):

మక్తల్ లో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించకండి అని విద్యార్థి, యువజన, ప్రజా, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ అధ్యక్షత వహించగా విద్యార్థి, యువజన, ప్రజా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాలను ఏర్పాటు చేసి మేము విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని అంటున్నారు అయితే ఇప్పటివరకు ఎటువంటి అనుమతులు లేకుండా అబద్దాలు అసత్యాలతో ప్రచారాలు నిర్వహిస్తున్నారు అయితే ఇప్పుడు నిర్వహించే ఆ పాఠశాలలో గతంలో డిగ్రీ కాలేజీ కొనసాగుతున్న ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పాఠశాల ఏర్పాటు చేయాలంటే అన్ని రకాల బస్సులతో కూడిన ప్రదేశాలలో చేయాలని ఉంది అయితే ఏమాత్రం ప్రభుత్వానిబంధనలను పాటించకుండా బ్యానర్లు కట్టి అసత్యాలు ప్రచారం చేసి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఒక నర్సరీ స్టాండర్డ్ కి సంవత్సరానికి 50వేల రూపాయలు ఫీజులు కట్టాలి అంటున్నారు ఎందుకంటే ఆ పిల్లలకు నీటు జేఈఈ ఇలాంటి కోచింగ్లు ఇస్తామని చెబుతూ ఫీజులు దండుకుంటున్నారు, ధనార్జన ద్యేయంగా విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులను మానసికంగా అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం అధికారులు ఇట్లా అబద్ధం ప్రచారాలు చేసే శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు మద్దిలేటి, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యులు హైమావతి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంతు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు నగేష్, కే ఎన్ పి ఎస్ నాయకులు విజయ్, బేడ బుడగ జంగం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణం రాజ్, పిడిఎస్యు జిల్లా నాయకులు అజయ్, శేఖర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు కెసిఆర్ తీపి కబురు

● రూ.3,116 పింఛను వస్తుండగా మరో వెయ్యి పెంపు



మంచిర్యాల, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

3116రూ పింఛను అందుకుంటున్న దివ్యాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీపి కబురు చెప్పారు. ఆసరా పెన్షన్ల కింద నెలానెలా వారు అందుకుంటున్న మొత్తాన్ని పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. పెంచిన పెన్షన్లు వచ్చే నెల నుంచే అమల్లోకి వస్తాయని కేసీఆర్ స్పష్టం చేశారు. మంచిర్యాలలో కొత్తగా నిర్మించిన కలెక్టరేట్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించిన అనంతరం ప్రగతి నివేదన సభ పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. మొత్తం తెలంగాణ సమాజం బాగుండాలని, అందుకు కులం, మతం తేడా లేకుండా అందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. ముసలమ్మలు, ముసలి తాతలు ఆసరా పెన్షన్లతో బ్రహ్మాండంగా ఉన్నారని అన్నారు. ప్రస్తుతం వికలాంగులకు రూ. 3,116 పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. ఈ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న ఈ సందర్భంలో ఈ రోజు మంచి రోజు కాబట్టి వికలాంగుల పెన్షన్ కూడా పెంచబోతున్నామని కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం రూ. 3,116 పింఛను వస్తుండగా, మరో వెయ్యి రూపాయలు పెంచి రూ. 4,116 ఇస్తామని కేసీఆర్ ప్రకటించారు. మంచిర్యాల గడ్డ పై ఉండి తెలంగాణ ఈశాన్య ప్రాంతం నుంచి ప్రకటించాలని తాను ఇన్ని రోజులు ఈ విషయాన్ని సస్పెన్షన్‌లో పెట్టానని అన్నారు. దీంతో ఇకపై దివ్యాంగులకు రూ. 4,116 పెన్షన్ అందనుంది.

## టీడీపీతో పొత్తా..?

● హైకమాండ్ కు వద్దంటున్న కమలం వినతి

విజయవాడ , జూన్ 09 (తీన్మార్ న్యూస్):

ఏపీలో బీజేపీ అంటే బాబు, పవన్, జగన్ అని ప్రత్యర్థులు సెటైర్లు వేస్తుంటారు. ఏపీలో ఎవరు గెలిచినా తాము గెలిచినట్టే అని బీజేపీలోని ఓ వర్గం చెప్పుకుంటుంది. బీజేపీ అధిష్ఠానం కూడా ఇద్దరితో సఖ్యతగానే ఉంటోందన్న ప్రచారం జోరుగా ఉంది. ఎన్నికలు వస్తున్న టైంలో టీడీపీ, బీజేపీ మధ్య బంధం బలపడుతోందన్న విశ్లేషణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే ఈ టైంలోనే ఈసారి చంద్రబాబుతో స్నేహం వద్దనే వర్గం బీజేపీలో బలపడుతోందన్న టాక్ నడుస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికలు ఏపీలోని అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్య. అందుకే విజయం కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబుతో స్నేహం మాత్రం వద్దని బీజేపీ స్టేట్ లీడర్లు గట్టిగా చెబుతున్నారట. ఆయన ఉంటే మిగిలిన నాయకులకు, పార్టీలకు ఎదిగేందుకు అవకాశం లేకుండాపోతోందని ఆవేదన చెందుతున్నారట. గత అనుభవాలను తెరపైకి తీసుకొస్తోందా వర్గం. ఇదే విషయాన్ని ఇప్పటికే పార్టీ అధినాయకత్వానికి చేరవేసినట్లుగా చెబుతున్నారు. తెలుగు దేశంతో పొత్తు వ్యవహారంలో భారతీయ జనతా పార్టీకి చెందిన కొందరు నాయకులు నో అనే చెబుతున్నారని టాక్. తెలుగు దేశం పార్టీకి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబుపై ప్రజలకు బోర్ కొట్టేసిందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారని సమాచారం. దశాబ్దాలుగా రాజకీయాల్లో అనుభవం ఉన్నప్పటికి నేటి తరం ఓటర్లకు కావాల్సిన కొత్తతరం నాయకత్వం కోసం ప్రయత్నలు చేయటం ద్వార పార్టీని బలోపేతం చేసుకోవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల థింకింగ్ మారిందనే అభిప్రాయం భారతీయ జనతా పార్టీకి చెందిన రాష్ట్ర నాయకత్వం వ్యక్తం చేస్తోంది. ఇది 2014 ఎన్నికల్లోనే కనిపించిందని అంటున్నారు. రాష్ట్ర విభజన తరువాత అనుభవం ఉన్న నాయకుడు కాబట్టి చంద్రబాబును ఎన్నుకున్నారని అంతా భావించినప్పటికి, ఓటింగ్ శాతం ప్రకారం చూస్తే జగన్‌కు కూడ భారీగానే ఓట్లు నమోదయ్యాయి. అయితే 2019 ఎన్నికలకు వచ్చే సరికి ఎవరూ ఊహించని విధంగా ఓటర్లు తీర్పు వచ్చింది. 151సీట్ల సీఎంగా జగన్ మోహన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. కేవలం ఐదు సంవత్సరాల్లో ఇంత భారీగా మార్పులు రావటానికి కారణం, ఓటర్లలో వచ్చిన నూతన ఒరవడి కారణమని అంటున్నారు. సో ఇప్పుడు కూడా అదే పరిస్థితులు ఉంటాయని బల్ల గుద్ది చెబుతున్నారు. కొత్తతరం ఓటర్లకు అవకాశాలు వచ్చాయి కాబట్టి బీజేపీతోపాటు జనసేనకు అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. చంద్రబాబుతో పొత్తులు పెట్టుకొని ఎన్నికలకు వెళ్తే జనసేన బీజేపీకీ కూటమికి పడే ఓట్లు కూడా పడవేమో అనే అనుమానాలు నేతలు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇదే సందర్భంలో భారతీయ జనతా పార్టీతో పొత్తులో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా చంద్రబాబుకు ఎస్ చెప్పేశారు. మూడు పార్టీల కూటమితో ఎన్నికలు ఉంటాయని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. దీంతో పవన్ నోటి వెంట నుంచే చంద్రబాబు మాట రావటంతో బీజేపీ నేతలకు మింగుడుపడటం లేదు. పొత్తులో రెండు పార్టీలు ముద్దు-మూడో పార్టీ వద్దు అనే ఆలోచనలో ఉన్న బీజేపీ నేతలు ఢిల్లీకి స్టేట్ పొలిటికల్ పరిస్థితిపై డైలీ రిపోర్ట్ పంపుతున్నారని చెబుతున్నారు. మరి భారతీయ జనతా పార్టీ హై కమాండ్ నిర్ణయం ఎలా ఉంటుంది, ఎన్నికల్లో మూడు పార్టీల వ్యూహాల మాటేంటనే అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.

# యువత క్రీడల్లో రాణించాలి





- అత్యున్నత స్థాయి కి చేరుకోవాలి
- ములుగు ఎమ్మెల్యే సీతక్క

ములుగు, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

యువత చెడు వ్యసనాలకు దగ్గర కాకుండా ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరాలని ప్రతి ఒక్కరు క్రీడా రంగంలో ముందు ఉండి మానసిక ఉల్లాసాన్ని పొందాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలములోని తిమ్మాపురం, నిమ్మగూడెం, నడింగుడెమ్, కన్నాయిగుడెమ్, గ్రామాలకి వాలిబాల్ కిట్స్ ఇచ్చి యువతని ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్ బాబు, నియోజకవర్గ యూత్ కార్యదర్శి ఇస్సార్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, యూత్ మండల అధ్యక్షులు నరేందర్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి ముకుందాం, కొంకతి సంబశివారావ్, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ ఆశ్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటెషన్ ని విజయవంతం చేద్దాం

- ప్రభుత్వాన్ని గద్దె దింపడనికి యువత నడుం బిగించాలి
- జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్



మంగపేట, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్, జిల్లా యూత్ అధ్యక్షులు రవి చందర్ ల ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుర్సం రమేష్ ఆధ్వర్యములో శుక్రవారం మంగపేట మండలంలోని కొత్తూరు, బొమ్మయి గూడెం, గ్రామంలో రాజీవ్ గాంధీ క్విజ్ యూత్ కాంపిటీషన్ గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈనెల 18న జరగనున్న యూత్ క్విజ్ కాంపిటీషన్ ని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ మాట్లడుతూ తెలంగాణ ప్రబుత్వం యువకులని విద్యార్థులని నిరుద్యోగులని సబ్బండ వర్గాలని మోసం చేస్తుందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా బాధ్యత తీసుకుని ప్రభుత్వ తీరుని ఎండగట్టాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతకి పెద్ద పీట వేస్తుంది అని యువకులు ఈ ప్రాముఖ్యతని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలని అత్యధిక రిజిస్ట్రేషన్ చేసి జిల్లాలో మండల స్థానాన్ని మొదటి స్థానంలో ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమములో నియోజకవర్గ యూత్ కార్యదర్శి ఉజ్వల్,మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భాను,యూత్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, కిరణ్, గుగిల్లా సురేష్, బూర్గుల సతీష్, పూసం నందు, మరియు మండల సీనియర్ నాయకులు పొదెం పాపయ్య, జయరాం, లోకేష్, సాగర్, రమేష్, ప్రవీణ్, అనిల్, అశోక్, హరీష్, రాకేష్,సునీల్, సతీష్, వంశీ, గోగ్గేలా నర్సింహారావ్, బంగారి నర్సయ్య, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్‌కు బయలుదేరిన కరాటే టీమ్



మక్తల్, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

2వ జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ జూన్ 11 తారీఖున గాజువాక విశాఖపట్నంలో జరుగుతున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఆ విద్యార్థులకు డ్రాగన్ చోటు ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్ గాజువాక ప్రాంతానికి వెళ్తున్నటువంటి విద్యార్థులకు సూచనలు ఇవ్వడం జరిగింది. వెళ్లినటువంటి వాళ్ళు విజయాలను సాధించి మన మక్తల్ ప్రాంతానికి వన్నె తీసుకొచ్చి తల్లిదండ్రుల పేరు ప్రాఖ్యాతలు తేవాలని వారు చెప్పడం జరిగింది. కరాటే విద్యార్థిని విద్యార్థులకు శాలువలతో ఘనంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి సలీం, బ్లాక్ బెల్ట్ అశోక్ ధర్మ, అనిల్,శ్రీనివాసులు, కీర్తి ,అఖిల, వంశీ ,మనీష్, వినయ్ కుమార్, అన్సారి, హాయతి లు టోర్నమెంట్లో పాల్గొన్నారని వారు తెలియజేయడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో గోవిందు కరాటే విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూన్ 12 నుంచి స్కూల్స్..28న అమ్మ ఒడి

విజయవాడ , జూన్ 09 (తీన్మార్ న్యూస్):

జూన్ 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున: ప్రారంభమవుతయని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. 2500 రూపాయలతో ఒక్కో విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్ ఇస్తున్నట్లు తెలిపారు. 12 వ తేదీన విద్యార్థులు అందరికీ ఈ కిట్స్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పిల్లలకు కావల్సిన అన్ని వసతులు జూన్ 12వ తేదీనే ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. ఇక, పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం కోసూరులో సీఎం చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరోవైపు.. ఈ నెల 20న రాష్ట్ర స్థాయి, 17న జిల్లా స్థాయి, 15న నియోజకవర్గ స్థాయి టాపర్లకు ప్రోత్సాహకాలు అందించనున్నట్టు వెల్లడించారు మంత్రి బొత్స సత్యనారాయణ.ఇక ఈ నెల 28న అమ్మ ఒడిని నగదును సీఎం జగన్ విడుదల చేస్తారని చెప్పారు. మొదటి దశలో 12 వేల స్కూళ్లలో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను జూన్ 12 నుంచి ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు బోధించే ఉత్తమ ఉపాధ్యాయులను విదేశాలకు తీసుకెళ్లి శిక్షణ ఇప్పిస్తామన్నారు. గోరు ముద్ద ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామ న్నారు. ఫౌండేషన్ నుంచే విద్యార్థి ఎదుగుదలకు చర్యలు తీసుకుం టున్నామని.. నిధుల గురించి ఎక్కడా రాజీపడడం లేదని స్పష్టం చేశారు.ఇక విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయ ంలో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖకు పలు ఆదే శాలు జారీ చేశారు సీఎం జగన్. ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరి గా స్కూల్లో చేరాలని, 100శాతం జీఈఆర్ సాధించే దిశగా ముందుకు సాగాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండేలా చూసుకోవాలని, ఒకటి బాలికలకు, రెండోది కో?ఎడ్యుకేషన్ ఉండాలని సూచించా రు. నాడు ? నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టా లని సూచించారు.

# భద్రాద్రి పోలీసుల అదుపులో మావోయిస్టు కమాండర్

కొత్తగూడెం, జూన్ 09 (తీన్మార్ న్యూస్):

చర్ల పరిధిలోని తాలిపేరు డ్యాం వద్ద చర్ల పోలీసులు, 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా శుక్రవారం ఉదయం నిర్వహించిన వాహన తనిఖీలలో పామేడు ఎల్‌వోసి దళ కమాండర్ గొట్ట బుజ్జి అలియాస్ కమల, లక్ష్మిని అరెస్టు చేసినట్ల తెలిపారు. చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భూపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్పల్లి గ్రామానికి చెందిన గొట్టా బుజ్జి 2008లో మావోయిస్టు పార్టీలో చేరినట్లు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వినీత్ జి తెలిపారు. దండకారణ్యంలోని మావోయిస్టు పార్టీ పశ్చిమ బస్తర్ డివిజన్ నేషనల్ పార్క్ ఏరియా కమిటీ సెక్రటరీ మాధవికి గార్డుగా చేరినట్లు పేర్కొన్నారు. 15 ఏళ్ల వయస్సులోనే అజ్ఞతంలోకి వెళ్లిందన్నారు. 2008 నుండి 2014 వరకు నేషనల్ పార్క్ ఏరియా కమిటీలో సభ్యురాలుగా పనిచేస్తూ డబుల్ బ్యారెల్ తుపాకిని కలిగి ఉండేదన్నారు. అనంతరం 2014లో మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వం పశ్చిమ బస్తర్ నుండి సౌత్ బస్తర్ డివిజన్‌కు బదిలీ చేశారని అన్నారు. పామేడ్ ఏరియా కమిటీకి అటాచ్మెంట్ చేశారని, సంవత్సరంలో మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం ఎల్‌వోసి కమాండర్‌గా నియమించిందన్నారు. అప్పటి నుండి ఛత్తీస్గడ్‌లోని పామేడ్ ఏరియా ఎల్‌వోసి కమాండర్‌గా పనిచేస్తుందన్నారు. పోలీసులను హతమార్చాలనే దురుద్దేశంతో ఇతర మావోయిస్ట్ దళ సభ్యులు, మిలీషియా సభ్యులతో కలిసి తాలిపేరు డ్యాం వద్దకు వస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పోలీసులను చూసి మిగతా సభ్యులు పారిపోయినట్లు స్పష్టం చేశారు. 3 కేజీల స్టీల్ క్యాన్, 5 జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రిక్ డిటోనేటర్, సిరంజీలు, 4 బ్యాటరీలు, కార్టెక్స్ వైర్ 50 మీటర్లు పొడవు ఉన్న రెండు బండిల్స్, 30 మీటర్లు పొడవు ఉన్న ఎలక్ట్రిక్ వైరు బండిల్‌ను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో చత్తీస్ ఘడ్‌కి చెందిన పామేడ్, కిస్టారం, ఉసూర్, బాసగూడ, తర్రెం పోలీస్ స్టేషన్ల పరిధిలో, తెలంగాణలో చర్ల, దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొన్నట్లు వెల్లడించారు. కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులపై దాడులు, సిఆర్పిఎఫ్ క్యాంపులపై తుపాకులతో దాడులు చేసిన ఘటనలతో పాటు ఆదీవాసీలను ఇంఫార్మెర్ల నెపంతో హతమార్చిన పలు ఘటనలలో బుజ్జి కీలకంగా వ్యవహరించిందన్నారు. ఈమెపై మొత్తం 30 కేసులు ఉన్నట్లు చెప్పారు. చత్తీస్?ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు, క్యాడర్ ఎవరైనా తెలంగాణలో నేరాలకు పాల్పడాలని చూస్తే తెలంగాణ పొలీసులు తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించేది లేదన్నారు. సంఘవిద్రోహక శక్తులైన మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుంది. అనంతరం పోలీసు సిబ్బందిని అభినందించారు.




# మరో వివాదంలో కోడెల శివరామ్

గుంటూరు , జూన్ 09 (తీన్మార్ న్యూస్):

కోడెల శివరాం మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇస్తామని చెప్పి ఆయన తీసుకున్న డబ్బులు ఇప్పటి వరకు చెల్లించలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. కోడెల తమ డబ్బు చెల్లించకపోతే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నారు. డబ్బులు చెల్లించిన తర్వాతే తన తండ్రి కోడెల విగ్రహాన్ని ఆవిష్కరించాలని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తన మన అన్న తేడా లేకుండా తండ్రి అధికారాలను అడ్డు పెట్టుకొని టీడీపీ నాయకులను బెదిరించి పెద్ద ఎత్తున శివరాం డబ్బులు వసూలు చేసాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివరాం బాధితులు అందరు ఏకమై.. కొడుకు అవినీతి కారణంగా పరువు పోయి కోడెల శివప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తున్నారు.సత్తెనపల్లి టీడీపీ ఇంచార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ను ప్రతిపాదించిన తర్వాత పార్టీ రెండు గ్రూపులు విడిపోయింది. అప్పటి వరకు ఇంచార్జ్ పదవి కోసం పోటీ పడిన ఆశావహులు అధిష్ఠాన నిర్ణయంతో సైలెంట్ అయ్యారు. కానీ కోడెల శివరాం మాత్రం ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కన్నాను ఇంచార్జ్ గా ఒప్పుకోనని స్పష్టం చేశారు. అప్పటి నుంచి సత్తెనపల్లిలో టీడీపీలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. కన్నాతో కలిసి మిగతా నాయకులు ఒక వర్గం.. కోడెల శివరాం మరో వర్గంగా విడిపోయారు. టీడీపీ నేతలు నచ్చచెప్పే బుజ్జగించే ప్రయత్నం చేసిన శివరాం ససేమిరా అన్నారు.పార్టీ అధిష్ఠానంతో పోటీకి సిద్ధమయ్యారు కోడెల శివరాం.. తన క్యాడర్ ను కాపాడుకుంటూ నియోజకవర్గంలో తన పరపతిని పెంచుకొనేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామాలలో పర్యటన ప్రారంభించారు. తనకు పట్టున్న గ్రామాలలోకి వెళ్తూ వారి సమస్యలపై దృష్టిపెట్టడం చేస్తున్నారు. ఈ మధ్య ఒక గ్రామంలో చర్చిని సందర్శించి విరాళంగా రూ.50 వేలు ఇచ్చారు. ముప్పాళ్ళ మండలంలో రుద్రవరం గ్రామంలో దివంగత నేత కోడెల శివప్రసాదరావు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ప్రారంభోత్సవం శివరాం చేస్తున్నట్లు ఆ గ్రామస్తులకు సమాచారం అందింది. ఇదే గ్రామంలో యార్లగడ్డ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వద్ద నుంచి రూ.60 లక్షలు శివరాం తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. తాను టీడీపీ పార్టీ అభిమానని.. కోడెలతో కలసి పనిచేశానని చెబుతున్నారు. 2014 ఎన్నికలలో పార్టీ విజయం కోసం చాలా కష్టపడ్డానని అంటున్నారు. పార్టీ విజయం కోసం ఎంతో డబ్బు వెచ్చించానని చెబుతున్నారు. గెలిచిన తర్వాత తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని అంటున్నారు. తనను బెదిరించి తన లిక్కర్ వ్యాపారంపై అధికారులను పంపి నానా ఇబ్బందులకు గురిచేసి ట్రిప్పుకు 20 లక్షల చొప్పున మూడు సార్లుగా 60 లక్షలు తీసుకున్నాడని తెలిపారు. తండ్రి కోడెల శివప్రసాద్ కు చెప్పగా ఏదో విధంగా న్యయం చేస్తానని చెప్పారని.. తర్వాత పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకోగా డబ్బులు ఇస్తానని చెప్పి, రెండు సంవత్సరాల నుంచి ఫోను కూడా లిఫ్ట్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఇవ్వవలసిన డబ్బులు ఇచ్చి విగ్రహం ప్రారంభించుకోవాలని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు యార్లగడ్డ వెంకటేశ్వర్లు.గతంలో కూడా అనేక మంది శివరాం బాధితులు బయటకు వచ్చారు. పోలీస్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశారు. అన్నా క్యాంటిన్ లో భోజనాన్ని కూడా వదలకుండా అవినీతికి తెరతీశాడని స్థానికులు అంటుంటారు. తన ఫార్మసీ కంపెనీలో తయారైన మందులు అమ్మాలని డాక్టర్లను బెదిరించారని. ఉద్యోగాలు ఇప్పిస్తానని అనేక మంది వద్ద లక్షలలో డబ్బులు కాజేశాడని చెబుతారు. మరో వ్యక్తి తనకు మూడు కోట్లు ఇవ్వాలని ప్రారంభానికి వస్తే నిలదీస్తానని చెబుతున్నారు.కొడెల మృతికి ఎవరు కారణం అని బాధితుడు యార్లగడ్డ వెంకటేశ్వర్లు ప్రశ్నిస్తున్నారు. మితిమీరిన అవినీతి కారణంగా అప్రతిష్ఠ పాలై కొడుకు శివరాంను కంట్రోల్ చేయలేక క్యాడర్‌కు మోహం చూపలేక తీవ్ర మానసిక ఒత్తిడితో కోడెల శివప్రసాదరావు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శిస్తున్నారు. కోడెల మరణం తర్వాత కోడెల శివరాంపై ఆరోపణ లు, కేసులు కొంత మేరకు తగ్గాయని, ఎప్పుడైతే కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి ఇంచార్జ్ నియామకం శివరాం వ్యతిరేకించాడో అప్పటి నుంచి మళ్లీ ఆరోపణలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజులలో కోడెల శివరాంను మరింతగా టార్గెట్ చేసే పరిస్థితి కనబడుతుంది.

# డిజిటల్ మీడియా టీడీపీ దూకుడు

విశాఖపట్టణం , జూన్ 09 (తీన్మార్ న్యూస్):

సోషల్ మీడియా ప్రచారాల్లో వైసీపీ, టీడీపీల మధ్య పోరాటం పతాక స్థాయికి చేరింది. అన్ని హంగులున్న అధికార పార్టీ అనుకూల సోషల్ మీడియా ఖాతాలు వెలవెలబోతుంటే, టీడీపీ, జనసేనలు ప్రభుత్వ తీరును ఎండగట్టడంలో దూసుకుపోతున్నాయి. దీనికి రకరకాల కారణాలున్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు తయారైంది వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి. భారీ యంత్రాంగం, సాంకేతిక పరిజ్ఞానం, పుష్కలంగా ఆర్థిక వనరులు, జీతాలిచ్చే సంస్థలు, పూర్తి సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా ప్రత్యర్థుల ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో మాత్రం విఫలం అవుతున్నాయి. ఈ సంస్థల మధ్య ఒకటికి పది తలల పెత్తనంగా తయారవ్వడంతో ఈ పరిస్థితి తలెత్తిందని వైసీపీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, కూ ఎలా వేటిలో చూసిన సాధారణ ప్రజల కంటే రాజకీయ పార్టీల మద్దతుదారులే నకిలీ ముఖాలతో కొట్లాడుకోవడం ఇప్పుడు సాధారణం అయిపోయింది. ఏపీలో సంప్రదాయక మీడియ ను పెద్దగా పట్టించుకోని ప్రభుత్వం పూర్తిగా డిజిటల్ కాంపెయిన్ మీదే ఆశలు పెట్టుకుంది. గత ఎన్నికల్లో మీడియా కంటే సోషల్ మీడియా అండతోనే తాము అప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని ముఖ్యమంత్రి సైతం పలు సందర్భాల్లో ప్రస్తావించారు.ఏపీలో ప్రధాన స్రవంతి మీడియా ప్రభుత్వానికి, వైఎస్సార్సీపీకి వ్యతిరేకం కాబట్టి సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో వాడుకోవాలని భావించి, ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ విభాగంలో డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రచారం కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. 2020 చివర్లలో ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించింది. ఆ తర్వాత గత ఏడాది పార్టీ కోసం మరో సంస్థను ఏర్పాటు చేశారు.ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడికి సోషల్ మీడియా, మీడియా కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు సంస్థలతో పాటు వైసీపీ కార్యకర్తలు, మొదట్నుంచి పార్టీకి స్వచ్ఛందంగా సహకరిస్తున్న వారు, యువత పెద్ద సంఖ్యలో సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహిస్తున్నారు.మరోవైపు టీడీపీకి కూడా రకరకాల విభాగాల్లో సోషల్ మీడియా సైన్యం ఉంది. దీంతో పాటు జనసేనకు కూడా భారీగానే మద్దతుదారులు ఉన్నారు. మిగిలిన పార్టీలకు సోషల్ మీడియా విభాగాలు ఉన్నా వాటి పాత్ర పరిమితంగానే ఉంది. ఇటీవల కాలంలో అధికార పార్టీ సోషల్ మీడియా విభాగాలకు, టీడీపీ, జనసేనలకు మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధం జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ, జనసేనలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి మీమ్స్, ట్విట్స్, కార్టూన్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు.వైసీపీలో ఉన్న వేర్వేరు విభాగాల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఒక టీమ్‌తో మరో టీమ్‌కు సఖ్యత లేకపోవడం, ఆధిపత్య పోరు వంటి కారణాలతో ఇవి కలిసి పనిచేయలేని పరిస్థితి టీడీపీ, జనసేనలకు కలిసొచ్చినట్టైంది. మరోవైపు వైసీపీ సోషల్ మీడియా విభాగాల్లో జీతాలు చెల్లించి ఉద్యోగుల్ని నియమించుకున్నా వారితో పూర్తిగా పనిచేయించుకోలేని పరిస్థితి వాటి బాధ్యులకు ఉంది.ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ నాయకుల సిఫార్సులతో ఉద్యోగాల్లో చేరిన వారు తమకు జీతాలు చెల్లిస్తే చాలు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకుంటామని వాటి బాధ్యులపై ఒత్తిడి చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల నుంచి పనిచేయకుండా జీతాలు తీసుకునే వారు పదుల సంఖ్యలో ఉన్నారని పార్టీలో ప్రచారం జరుగుతోంది.ఈ సంస్థల్లో ఉద్యోగుల హాజరుపై ఎవరికి అజమాయిషీ లేకపోవడం, ప్రజా ప్రతినిధుల సిఫార్సులతో ఉద్యోగాలు దక్కించుకుని వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నా ప్రభుత్వానికి, అధికార పార్టీకి దమ్మిడీ ఉపయోగం లేకుండా పోతోందని చెబుతున్నారు.యాక్టివ్‌గా ఉండే కొద్దిపాటి ఖాతాలతోనే రోజువారీ డిజిటల్ ప్రచారం, ప్రత్యర్థులకు విమర?శలకు కౌంటర్లు ఇచ్చుకోవాల్సి వస్తోంది. అటు టీడీపీలో దీనికి పూర్తి భిన్నమైన పరిస్థితి ఉంది. క్రియేటివ్ కంటెంట్ విషయంలో పత్రికలపై ఆధార పడకుండా సొంతంగా కంటెంట్ తయారు చేసే విభాగాలను టీడీపీ వృద్ధి చేసుకుంది.

## వివేకా కేసులో సీబీఐ అప్ డేట్

### అవినాష్ రెడ్డి ఏ-8 నిందితుడని కోర్టులో కౌంటర్ !

హైదరాబాద్ , జూన్ 9 (తీన్మార్ న్యూస్):

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో .. ఎంపీ అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చింది సీబీఐ. ఇప్పటి వరకూ నిందితుడిగా ఎక్కడా చెప్పలేదు. తొలిసారిగా ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన కౌంటర్ లో అవినాష్ రెడ్డిని ఎనిమిదో నిందితుడిగా చేర్చింది. హత్యకు కుట్ర, సాక్ష్యాల చెరిపివేతలో కీలకంగా వ్యవహరించారని సీబీఐ కౌంటర్ లో తెలిపింది. భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇస్తే.. దర్యాప్తు, సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తారని సీబీఐ కౌంటర్ లో తెలిపింది. భాస్కర్ రెడ్డి పులివెందులలో చాలా ప్రభావిత చేయగల వ్యక్తి అని ... ఆయనను బెయిల్ ఇవ్వవొద్దని కోరింది. భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు చేశారని.. ఆయన బయట ఉంటే.. పులివెందుల సాక్షులు ప్రభావితమైనట్లేనని కౌంటర్ లో సీబీఐ స్పష్టం చేసింది. బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. విచారణకు సహకరిస్తున్నామని భాస్కర్ రెడ్డి చెబుతున్నారు..కానీ అదంతా అబద్ధమన్నారు. శివశంకర్ రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోపే అవినాష్ రెడ్డి హత్యాస్థలానికి చేరుకున్నారని అంతకు ముందే .. గంగిరెడ్డి, శివశంకర్ రెడ్డి , అవినాష్ రెడ్డి మాట్లాడుకున్నారని దస్తగిరి వాంగ్మూలం ఇచ్చారన్నారు. కేసు పెట్టవద్దని.. వివేకా మృతదేహానికి పోస్టుమార్టం వద్దని సీఐ శంకరయ్యకు అవినాష్ , శివశంకర్ రెడ్డి చెప్పారన్నారు. సీబీఐ , కోర్టుకు ఏమీ చెప్పవద్దని దస్తగిరిని ప్రలోభపెట్టారని సీబీఐ తెలిపింది. వివేకా హత్య కేసులో భారీ కుట్ర ఉందని దానిపై దర్యాప్తు చేస్తున్నామని సీబీఐ తెలిపింది. హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకిస్తూ.. దాఖలు చేసిన కౌంటర్ లో సీబీఐ సీఎం జగన్ ప్రస్తావన తీసుకు వచ్చింది. వైఎస్ వివేకా హత్యకు గురయ్యారని బయట ప్రపంచానికి తెలియక ముందే .. సీఎం జగన్ తెలుసని కౌంటర్ దాఖలు చేసింది. తాజాగా సీబీఐ కోర్టులోనూ చెప్పింది. దీంతో మరోసారి జగన్ ప్రస్తావనను సీబీఐ తెచ్చినట్లయింది. భాస్కర్ రెడ్డి తరపున న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు వాదనలు వినిపించారు. భాస్కర్ రెడ్డి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇదే కేసులో అవినాష్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ తీర్పును న్యాయవాది ప్రస్తావించారు. వివేకా హత్య కేసులో ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారని న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు అన్నారు. ఆరోపణలు మాత్రమే సీబీఐ పరిగణలోకి తీసుకుందని, భాస్కర్ రెడ్డి సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తి అని, ఒక సీనియర్ సిటిజన్ను అక్రమ కేసులో ఇరికించారన్నారు. ఎలాంటి నేర చరిత్ర లేనటువంటి వ్యక్తి భాస్కర్ రెడ్డి అని, ఆయన నేరం చేశారనడానికి ఎక్కడా సరైన సాక్ష్యాలు లేవన్నారు. ఎర్ర గంగిరెడ్డి ఎక్కడ కూడా భాస్కర్ రెడ్డి పేరు ప్రస్తావించలేదని అన్నారు. ఈ కేసు విషయంలో ఇంప్లీడ్ అయ్యేందుకు గతంలో వైఎస్ సునీత పిటిషన్ దాఖలు చేశారు. సునీత ఇంప్లీడ్ పిటిషన్ ను న్యాయమూర్తి అంగీకరించారు. అయితే లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలన్నారు. తదుపరి విచారణను తొమ్మిదో తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

## అంబటి రాయుడు పొలిటికల్ ఇన్నింగ్స్

విజయవాడ , జూన్ 9 (తీన్మార్ న్యూస్):

క్రికెట్ కెరీర్ కు గుడ్ బై చెప్పిన క్రికెటర్ అంబటి రాయుడు తాడేపల్లిలో క్యాంప్ ఆఫీసులో సీఎం జగన్ తో సమావేశం అయ్యారు. ఆయన ఇటీవలి కాలంలో సీఎం జగన్ ను ప్రశంసిస్తూ వరుసగా ట్వీట్లు చేస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి ఉందని కొన్ని మీడియా సంస్థలకు చెప్పారు. అలాగే క్రికెట్ అకాడెమీ కూడా పెట్టాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ తో భేటీ చర్చనీయాంశమవుతోంది. గుంటూరులో పుట్టిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి రావాలని చాన్నాళ్ల నుంచి ఆలోచిస్తున్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఇదే ఉత్తమ మార్గం అనుకుంటున్నానని కొందరిని కలిసిన తర్వాత తుది నిర్ణయం చెబుతానని గతంలో ప్రకటించారు. సీఎం జగన్ తో రెండో సారి భేటీ కావడంతో ఆయన వైసీపీలో చేరడం ఖాయమని చెప్పుకుంటున్నారు. హైదరాబాద్‌లో క్రికెటర్ కెరీర్ స్టార్ట్ చేసినప్పటికీ తెలంగాణలో కాకుండా ఏపీలోనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఏపీలో బలమైన కాపు వర్గానికి చెందిన రాయుడు తన సొంత జిల్లా అయిన గుంటూరు నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. పొన్నూరు నుంచి అసెంబ్లీకి పోటీ చేయవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం పొన్నూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా వైసీపీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి రోశయ్య ఉన్నారు. ఆయనకు టిక్కెట్ నిరాకరిస్తే ఇబ్బంది ఎదురవుతుందనుకుంటే నర్సరావుపేట ఎంపీ టిక్కెట్ కు పరిశీలించవచ్చని చెబుతున్నారు. అంబటి రాయుడు ఐపీఎల్ లో చెన్నై టీమ్ కు ఆడారు. చెన్నై టీమ్ ఓనర్ శ్రీనివాసన్ కు సీఎం జగన్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో రాయుడు వైసీపీలో చేరిక కోసం ఉన్నత స్థాయిలో ప్రయత్నాలు జరిగినట్లుగా భావిస్తున్నా?. అంబటి రాయుడు ఈ పేరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మన దేశంలో సినిమా, క్రికెట్ స్టార్లకు ఉన్నంత క్రెజ్ ఎవరికీ ఉండదు. ఇక లోకల్ టాలెంటెడ్ ప్లేయర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అంబటి రాయుడు.. అనుకున్న విధంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించలేకపోయాడు. కెరీర్‌లో వేసిన అనేక తప్పటడుగులు..రిటైర్మెంట్ల ప్రకటనలు.. వివాదాలు ఇలా అనేక మజిలీల తర్వాత ఇప్పుడు ఆయన చూపు పొలిటికల్ కెరీర్ వైపు పడింది. ఐపీఎల్ అవగానే రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు జగన్ తో భేటీలో తన రాజకయ భవిష్యత్ పై ఓ క్లారిటీకి రానున్నారు. అంబటి రాయుడు కూడా అలాగే అనుకుంటున్నారన్న ప్రచారం ఉంది. విశాఖలో స్థలం కేటాయిస్తే.. అక్కడే మంచి సౌకర్యాలతో క్రికెట్ అకాడమీ పెట్టే ఆలోచనను కూడా సీఎం జగన్ ముందు ఉంచారని అంటున్నారు. ఈ అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికైతే అంబటి రాయుడు.. సీఎం జగన్ ను ట్విట్టర్‌లో పొగుడుతున్నారు కానీ.. నేరుగా వైసీపీ చేరుతున్నానని ఎక్కడా ప్రకటించలేదు.

## మంత్రి గంగులకు తప్పిన పడవ ప్రమాదం

కరీంనగర్, జూన్ 9 (తీన్మార్ న్యూస్):

మంత్రి , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. సకాలంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయనని రక్షించారు. తెలంగాణ టర్న్స్ 10 వేడుకల్లో భాగంగా నదుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సరస్సు వద్ద ఆయన ప్రయాణిస్తున్న పడవ మునిగింది.

# అర్ధం కానీ సీబీఐ..

హైదరాబాద్ , జూన్ 9 (తీన్మార్ న్యూస్):

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ తొలిసారిగా నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో ఆయన ను ఎ8 గా చేర్చింది. భాస్కరరెడ్డి బెయిలు పిటిషన్ పై గురువారం (జూన్8) సీబీఐ కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో సీబీఐ అవినాష్ ను నిందితుడిగా, ఎ8గా పేర్కొంది. అదే సమయంలో అవినాస్ విషయంలో మరో బ్రహ్మాండమైన ట్విస్ట్ వెలుగులోనికి వచ్చింది. సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడం, బెయిలుపై విడుదల చేయడం అన్నీ జరిగిపోయాయని బయటకు వచ్చింది. అయితే ఈ విషయాన్ని అటు అవినాష్ రెడ్డి.. ఇటు సీబీఐ కూడా అత్యంత గోప్యంగా ఉంచారు. తెలంగాణ హైకోర్టులో అవినాష్ కు ముందస్తు బెయిలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ బెయిలు సందర్భంగానే కోర్టు సీబీఐ అవినాష్ ను అరెస్టు చేసి విచారించాలనుకుంటే అరెస్టు చేసి వెంటనే ఐదు లక్షల పూచీకత్తుతో విడుదల చేయాలన్న షరతు విధించిన సంగతి విదితమే. ఆ ప్రకారమే కోర్టు ఆదేశాల మేరకు విచారణకు హాజరైన అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేసి వెంటనే ఐదు లక్షల పూచికత్తు తీసుకుని విడుదల చేసింది. ఇదేంటి కోర్టుకు ఇవ్వాల్సిన పూచీకత్తును అవినాష్ సీబీఐకి ఇవ్వడమేంటి? సీబీఐ వాటిని అంగీకరించి విడుదల చేయడమేమిటి? అన్న అనుమానాలు వస్తే అది అమాయకత్వమే. ఎందుకంటే సీబీఐ అవినాష్ విషయంలో గతంలో ఎన్నడూ ఎవరి విషయంలోనూ చూపనంత ఉదారత చూపుతోంది.ఒక వైపు కోర్టుల్లో అవినాష్ వివేకా హత్య కేసులో కీలకంగా వ్యవహరించాడని పేర్కొంటూనే.. అరెస్టు విషయంలో మాత్రం పెద్దగా ఆసక్తి చూపడంలేదు. అవినాష్ అరెస్టు బెయిలుపై విడుదల వ్యవహారం ఎంత రహస్యంగా ఉంచారంటే.. ఈ కేసులో సీబీఐ కంటే చురుకుగా, చొరవగా తండ్రి హంతకులకు శిక్ష పడాలంటూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూ.. కేసు ఇంత వరకూ రావడానికి కారణమైన వివేకా కుమార్తె సునీతకు కూడా తెలియలేదు. అందుకే ఆమె అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిలు ఇస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీం ను ఆశ్రయించారు. ఇప్పుడు అవినాష్ ను సీబీఐ అల్ రెడీ అరెస్టు చేసి బెయిపుపై విడుదల చేసిన నేపథ్యంలో సుప్రీం కోర్టులో ముందస్తు బెయిలుపై కాకుండా బెయిలును రద్దు చేయాలన్న అంశంపై విచారణ జరుగుతుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మరో వైపు అవినాష్ ను ఉపయోగం లేని అరెస్టు చేసి బెయిలిచ్చి విడుదల చేసిన సీబీఐ, ఇదే వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి తండ్రి భాస్కరరెడ్డి దాఖలు చేసుకున్న బెయిలు పిటిషన్ ను సీబీఐ కోర్టులో గట్టిగా వ్యతిరేకించింది. ఆ సందర్భంగా కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో అవినాష్ రెడ్డిని ఎ8గా పేర్కొంది. మరో సారి ఏపీ సీఎం జగన్ పేరునూ ప్రస్తావించింది. తొలి సారిగా అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చింది. హత్యకు కుట్ర, సాక్ష్యాల చెరిపివేతలో తండ్రీ కొడుకులు భాస్కరరెడ్డి, అవినాష్ రెడ్డీ చాలా కీలకంగా వ్యవహరించారని, కేసు వద్దని.. వివేకా మృతదేహానికి పోస్టుమార్టం అవసరంల ?దనీ సీఐ శంకరయ్యకు అవినాష్ గట్టిగా చెప్పారని సీబీఐ ఆ అఫిడవిట్ లో పేర్కొంది. సీబీఐకి ఏం చెప్పొదని దస్తగిరిని బెదరించడంలోనూ, ప్రలోభపెట్టడంలోనూ అవినాష్ పాత్రే కీలకమని స్పష్టం చేసింది. వివేకా హత్య కేసులో భారీ కుట్రపై దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్న సీబీఐ భాస్కర్ రెడ్డికి బెయిలు ఇవ్వొద్దంటూ సీబీఐ కోర్టులో గట్టిగా వాదించింది.

# ప్రతి పార్టీలో ఇద్దరు

- పటాన్ చెరువులో ఆసక్తికరం

హైదరాబాద్ , జూన్ 9 (తీన్మార్ న్యూస్):

ఎన్నికల టైం దగ్గర పడుతున్న వేళ తెలంగాణ రాజకీయాలు హీట్ ను పుట్టిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు రేసు గుర్రాలపై ఫోకస్ పెట్టగా? పలుచోట్ల పోటీ ఆసక్తిని రేపుతోంది.ఎన్నికల ఏడాది కావటంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రధాన పార్టీలలోని నేతలు టికెట్లపై లెక్కలు వేసుకుంటున్నారు. తేడా అనిపిస్తే చాలు... స్వరాలు మార్చేస్తున్నారు. ఇప్పటికే అసమ్మతి నేతలు... పక్క పార్టీల వైపు చూస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ ను ఢీకొట్టేందుకు ప్రతిపక్షాలు కూడా ఏకతాటిపైకి వస్తున్నాయన్న టాక్ కూడా వినిపిస్తోంది. ఇదిలా ఉంటే... ప్రధాన పార్టీలన్నీ గెలిచే రేసు గుర్రాలపై దృష్టిపెట్టాయి. చాలా చోట్ల ఒకరిద్దరు నేతలు టికెట్ రేసులో ఉండటంతో... సీన్ ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో ఉన్న పటాన్ చెరులో పొలిటికల్ వార్ గట్టిగా నడుస్తోంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో ఈ సీటు నుంచి ఎవరు గెలుస్తారన్న చర్చ వినిపిస్తోందిపటాన్ చెరు....నగర శివారులో ఉన్న అసెంబ్లీ సీటు. ప్రస్తుతం ఇక్కడ్నుంచి గూడెం మహిపాల్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అధికార బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మరోసారి కూడా పార్టీ నుంచి టికెట్ దక్కించుకొని హ్యాట్రిక్ విజయం కొట్టాలని చూస్తున్నారు. అయితే ఆయనపై సొంత పార్టీలోనే అసంతృప్తి ఉంది. అదే పార్టీకి చెందిన నీలం మధు ముదిరాజ్ టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఎమ్మెల్యేకు ధీటుగా కార్యక్రమాలు చేస్తూ అధిష్టానం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇరువర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. ఇక్కడ ముదిరాజ్ కమ్యూనిటితో పాటు బీసీల ఓట్లు అధికంగా ఉన్న నేపథ్యంలో... తనకే టికెట్ వస్తుందని మధు ఆశలు పెట్టుకున్నారు. ఈ పరిణామం కాస్త మహిపాల్ రెడ్డికి ఇబ్బందికరంగా మారింది. పైగా ఆయనపై కబ్జా ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో గులాబీ సీటు ఎవరికి అనే దానిపై అధికారికంగా క్లారిటీ వస్తే... కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.ఇక కాంగ్రెస్ పార్టీ ఇక్కడ స్ట్రాంగ్ గా కనిపిస్తోంది. గత ఎన్నికలో కట్టా శ్రీనివాస్ గౌడ్ పోటీ చేసి.... 78 వేలకు పైగా ఓట్లు సాధించారు. ఈసారి కూడా బరిలో ఉండాలని చూస్తున్నారు. ఇదే టైంలో మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన గాలి అనిల్ కుమార్ కూడా పటాన్ చెరుపై కన్నేశారు. ఎలాగైనా కాంగ్రెస్ నుంచి సీటు సాధించి... గెలవాలని భావిస్తున్నారు. ఇక బీజేపీ కూడా ఈ సీటుపై ఆశలు పెంచుకుంది. సెమీ అర్బన్ కావటం, దీనికితోడు అతిపెద్ద పారిశ్రామిక ఏరియాగా గుర్తింపు పొందింది పటాన్ చెరు. ఇక్కడ ఉత్తరాధి రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉండే కార్మికులు ఇక్కడ నివాసం పొందుతున్నారు. స్థానికంగా ఉండే కంపెనీలలో పని చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో... వీరి ఓట్లపై కూడా కమలదళం ఆశలు పెట్టుకుంది. గత ఎన్నికల్లో కరుణాకర్ రెడ్డి పోటీ చేయగా... ఈసారి కూడా బరిలో ఉండాలని చూస్తున్నారు. అయితే 2014లో బీజేపీ రెబల్ గా పోటీ చేసిన అంజిరెడ్డి కూడా...ఈసారి పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. వీరికి తోడు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కూడా బీజేపీలో ఉన్నారు. ఈ మధ్యనే పార్టీలో బీఆర్ఎస్ కోవర్టులు ఉన్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో.... ఆయన పార్టీని వీడుతారనే చర్చ జోరందుకుంది. ఒకవేళ ఆయన కాంగ్రెస్ లోకి వెళ్తే.... పటాన్ చెరు పాలిటిక్స్ పీక్స్ కు చేరినట్లు అవుతుంది.ప్రధాన పార్టీలన్నింటిలోనూ టికెట్లు ఆశిస్తున్న అభ్యర్థులు ఇద్దరికి పైగా ఉండటంతో ఈసారి టికెట్ ఎవరికి రాబోతుందనేది మాత్రం ఆసక్తికరంగా మారింది. టికెట్ దక్కించుకున్నప్పటికీ.... ఓటర్ల మనసును గెలిచే నేత ఎవరనేది టాక్ ఆఫ్ ది పటాన్ చెరుగా మారిపోయింది. ఇక బీఎస్పీ, వైఎస్ఆర్టీపీతో పాటు మిగతా పార్టీలు కూడా పోటీకి సన్నద్ధం అవుతున్నాయి. మొత్తంగా గెలుపు లక్ష్యంగా ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్న నేపథ్యంలో... విజయం ఎవర్ని వరిస్తుందనేది చూడాలి...!

# టీడీపీ వద్దంటున్న బీజేపీ నేతలు

హైదరాబాద్ , జూన్ 9 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో సత్తా చాటాలని భావిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర నేతలు అవసరమైతే టీడీపీని కూడా తమతో కలుపుకోవాలని భావిస్తున్నారు. అదే సమయంలో తెలంగాణలో మనుగడ కోల్పోయిన టీడీపీ అవసరం ఏముందనే బీజేపీ పెద్దల ప్రశ్నకు సమాధానం ఇవ్వలేకపోతున్నారట. తెలంగాణలో బీజేపీతో టీడీపీ జత కడుతుందనే వార్తలు గత కొద్ది రోజులుగా షికార్లు చేస్తున్నాయి. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన, అమిత్ షాతో భేటీ తర్వాత ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. అమిత్ షా ఆహ్వానం మేరకే చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి సమావేశమయ్యారని, బీజేపీ జాతీయాధ్యక్షుడు నడ్డాతో కలిసి సంప్రదింపులు జరిపారని కొన్ని పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి.కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీకి దగ్గరవ్వాలని కొన్నేళ్లుగా చంద్రబాబు చేయని ప్రయత్నాలు లేవు. టీడీపీకి చెందిన సుజనా చౌదరి, సిఎం రమేష్ వంటి వారి ద్వారా పలు మార్లు రాయబారాలు నడిపినా అవి ఫలించలేదు. 2018 తర్వాత బీజేపీపై చేసిన రాజకీయ విమర్శలతో పాటు మోదీని వ్యక్తిగతంగా దూషించడాన్ని ఆ పార్టీ తీవ్రంగా పరిగణించింది. అమిత్‌షా పర్యటనలో రాళ్లు వేయించడం, నల్లజెండాలు చూపడం, ప్రధానికి వ్యతిరేకంగా నల్ల బెలూన్లతో నిరసనలు వంటి కార్యక్రమా లతో టీడీపీతో ఇకపై ఎప్పటికీ రాజకీయ పొత్తు పెట్టకోకూడదనే నిర్ణయానికి ఆ పార్టీ వచ్చేలా చేసిందని బీజేపీ నేతలు చెబుతున్నా రురాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శతృవులు ఉండరనేది నిజమే అయినా, చంద్రబాబు అవకాశవాద రాజకీయాలతో బీజేపీ విసిగిపోయిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కర్ణాటకలో సైతం అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. మరోవై పు తెలంగాణలో పార్టీ బలోపేతం అయినా సొంతంగా అధికారాన్ని దక్కించుకోవడంపై సందేహాలున్నాయి. కర్ణాటక ఫలితాల నేపథ్యంలో అదే సరళి తెలంగాణలో కొనసాగితే కాంగ్రెస్‌కు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీలో బిఆర్ఎస్ లాభపడినా ఆశ్చర్య పోవాల్సిన పని లేదు.మరోవైపు కొద్ది నెలల క్రితం ఖమ్మంలో తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. దీనికి జనం నుంచి భారీ స్పందన రావడంతో తెలంగాణ బీజేపీ ఆ పార్టీతో జత కట్టడానికి ఆసక్తి చూపింది. బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌తో పాటు ఎంపీ లక్ష్మణ్ వంటి వారు టీడీపీతో పొత్తు పెట్టుకునే అంశాన్ని అధిష్టానం ముందు ఉంచారు.టీడీపీతో పొత్తు ప్రతిపాదనకు అమిత్ షా నుంచి ఆ సమయంలో సానుకూల స్పంద రాలేదని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో పోటీ కాంగ్రెస్, బీజేపీల మధ్య నెలకొని ఉందని, తెలంగాణలో అంతగా ఉనికిలో లేని టీడీపీకి మళ్లీ జవసత్వాలు కల్పించాల్సిన అవసరం ఏముందని అమిత్ షా తెలంగాణ నేతల్ని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అమిత్ షా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక ఆ ప్రతిపాదన పక్కన పెట్టినా, ప్రయత్నాలు మాత్రం కొనసాగించినట్లు చెబుతున్నారు.మరోవైపు ఏపీలో కూడా బీజేపీతో కలిసి పోటీ చేయాలని జనసేన భావిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకును చీలనివ్వకుండా ఉండటానికి విపక్షాలను ఏకం చేయాలని మొదట్నుంచి చెబుతున్నారు. 2014లో మాదిరి కూటమిగా పోటీ చేయాలని పవన్ భావిస్తున్నారు. బీజేపీతో పొత్తు కంటే స్నేహం ముఖ్యమని చంద్రబాబు భావిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాజకీయంగా పొత్తు ఉన్నా లేకున్నా బీజేపీతో ముందస్తు అవగాహన కుదుర్చుకోవడం ముఖ్యమని, ఎలక్షన్ మేనేజ్మెంట్‌కు బీజేపీ సహకారం అవసరమనే సంగతి ఆ పార్టీకి అవగతమైందని చెబుతున్నారు. అదే సమయంలో చంద్రబాబు ఏరు దాటాక తెప్ప తగలేయ్యరనే నమ్మకం లేకపోవడం తో బీజేపీ పరిస్థితులు తనకు అనువుగా మార్చుకోడానికి పావులు కదుపుతోంది. బాబు మాటలు నమ్మి టీడీపీకి లోపాయికారీ సహకా రం అందించినా వచ్చే ఎన్నికల్లో ఫలితాలు అటుఇటుగా వస్తే చంద్ర బాబు మాట మార్చరనే గ్యారంటీ లేదని బీజేపీ పెద్దలు భావిస్తు న్నారు.అందుకే దక్షిణాదిలో అధికారంలో రావడం కంటే కీలకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తన అదుపాజ్ఞల్లో ఉంచుకోవడం ముఖ్యమని బీజేపీ భావిస్తోంది.

## మార్కులు ఇవ్వని తెలంగాణ

### ఏపీ ఎంసెట్ ఫలితాలలో జాప్యం

విజయవాడ , జూన్ 9 (తీన్మార్ న్యూస్):

ఏపీ ప్రభుత్వం నిర్వహించిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షకు హాజరైన తెలంగాణ విద్యార్థుల ఇంటర్ మార్కుల వివరాలు అందకపోవడంతో మొత్తం ఫలితాల విడుదలకు ఆటంకంగా మారింది.ఆంధ్రప్రదేశ్ ఈఏపీ సెట్?2023 ఫలితాల విడుదలకు తెలంగాణ విద్యార్థుల రూపంలో ఆటంకం ఎదురైంది. తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారులు ఏ కారణంతో జాప్యం చేస్తున్నారో నిర్దిష్టంగా తెలియకపోయినా వారి నిర్లక్ష్యం కారణంగా ఏపీలో ఈఏపీ సెట్ ఫలితాల విడుదలకు జాప్యం జరుగుతోంది.తెలంగాణలో ఎంసెట్ ఫలితాలు విడుదలై పది రోజులు దాటిపోయింది. ఏపీలో ఈఏపీ సెట్ విద్యార్థుల ఫలితాలు సిద్ధంచేసిన ఉన్నత విద్యామండలి తెలంగాణ ఇంటర్ మార్కుల వివరాల కోసం ఎదురుచూస్తోంది. ఏపీలో గత రెండేళ్లుగా రాష్ట్రంలో ఈఏపీసెట్ ఫలితాలకు ఇంటర్ మార్కుల వెయిటేజీ ఇవ్వలేదు.కొవిడ్ వల్ల పరీక్షలు నిర్వహించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది మాత్రం పరీక్షలు నిర్వహిస్తున్నందున పాత విధానాన్ని పునరుద్ధరించి, ఈఏపీసెట్‌లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇస్తున్నారు. ఈఏపీసెట్‌లో వచ్చే మార్కులు, ఇంటర్‌లో వచ్చిన మార్కులను నార్మలైజేషన్ చేసి తుది మార్కులు, ర్యాంకులు ప్రకటిస్తారు.ఏపీ ఇంటర్ బోర్డు నుంచి ఇంటర్ మార్కులు తీసుకుని, ఏపీ విద్యార్థుల వరకు ఫలితాల నార్మలైజేషన్ ప్రక్రియను దాదాపుగా పూర్తిచేశారు.మరోవైపు ఏపీ ఈఏపీ సెట్ పరీక్షకు ఈ ఏడాది 18 వేల మంది తెలంగాణ విద్యార్థులు హాజరయ్యారు. దీంతో వారి ఇంటర్ మార్కుల వివరాలు కూడా వస్తే తప్ప నార్మలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయలేని పరిస్థితి నెలకొంది.గత వారం రోజులుగా ఏపీ ఉన్నత విద్యామండలి తెలంగాణ విద్యార్థుల మార్కుల వివరాలు ఇవ్వాలని తెలంగాణ ఇంటర్ అధికారులను కోరుతున్నా ఇదిగో అదిగో అంటూ జాప్యం చేస్తున్నారు. దీంతో ఆ 18వేల మంది విద్యార్థుల కోసం మొత్తం ఏపీ ఈఏపీ సెట్ ఫలితాలు విడుదలలో జాప్యం జరుగుతోంది.తెలంగాణ ప్రభుత్వం ఎంసెట్ పరీక్షకు ఇంటర్ మార్కుల వెయిటేజీ రద్దు చేసింది. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చేయడంతో పాటు, కార్పొరేట్, ప్రభుత్వ కాలేజీల మధ్య హేతుబద్ధమైన పోటీ కోసం వెయిటేజీ రద్దు చేస్తూ కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎంసెట్ ర్యాంకుల్లో కార్పొరేట్ కాలేజీల్లో చదివిన విద్యార్థులకే ర్యాంకులు వస్తుండటంతో ఈ ఏఢాది నుంచి ఇంటర్ వెయిటేజీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మే 25నే తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు కూడా విడుదల చేసింది.తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో ఏపీ విద్యార్థులే మెజార్టీ ర్యాంకులు సాధించుకున్నారు. తెలంగాణలో ఇంటర్ వెయిటేజీ రద్దు చేసినపుడు ఏపీ వారికి ఎందుకు ఇవ్వాలనే ఉద్దేశంతో తెలంగాణ అధికారులు తాత్సారం చేస్తున్నారని ఏపీ ఉన్నత విద్యా మండలి అనుమానిస్తోంది.మరోవైపు ఇంటర్ మార్కులకు వెయిటేజీ లేకపోతే ఈఏపీసెట్ ఫలితాలు విడుదల చాలా సులభం అవుతుంది. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే కావడంతో మూల్యాంకనం చాలా వేగంగా పూర్తయింది. మరోవైపు ఇంటర్ మార్కులకు కూడా వెయిటేజీ ఇవ్వాల్సిందేనని ప్రభుత్వం పట్టుబట్టింది.ఈఏపీసెట్ ఫలితాలు విడుదలయ్యాక ఇంజనీరింగ్ ప్రవేశాలకు షెడ్యూలు విడుదల చేస్తారు. ఇప్పటికే తెలంగాణలో ఫలితాలు వెలువడటంతో మంచి ర్యాంకింగ్ ఉన్న కాలేజీల్లో అడ్మిషన్లకు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ ఎంసెట్‌తో పాటు వీఐటీ, ఎస్ఆర్ఎం, కె?ఎల్‌యు లాంటి డీమ్డ్ వర్సిటీల్లో ప్రవేశ పరీక్షలూ విద్యార్థులు రాశారు.

## ఉద్యోగులు... దారికి వచ్చినట్టేనా

విజయవాడ , జూన్ 9 (తీన్మార్ న్యూస్):

జగన్ గూగ్లీ వికెట్ పడగొడుతుందా? ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లే లక్ష్యంగా బుధవారం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసేలా సాగుతున్నాయి . సీపీఎస్ స్థానంలో గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం, కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ, పీఆర్సీ బకాయిలు విడతల వారీగా విడుదల,12వ వేతన సవరణ నియామకం, డీఏల బకాయిల విడుదలపై హామీలు... ఇలా గత నాలుగేళ్లుగా పెండిరగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే జగన్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఎంతవరకు పాజిటివ్‌గా స్పందిస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. నాడు జగన్ వెంటే 2019లో జగన్ ప్రభుత్వ అఖండ విజయంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కూడా విస్మరించలేనిది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉద్యోగులకు అనుకూలంగా ఉండేవి. రాజశేఖరరెడ్డి కూడా ఎప్పుడూ తన ప్రభుత్వాన్ని ఎంప్లాయీ ఫ్రెండ్లీగా పేర్కొనేవారు. జగన్‌పై కూడా అధిక శాతం మంది ఉద్యోగులకు సదభిప్రాయమే ఉండేది. తాను ముఖ్యమంత్రి కాగానే మాటిచ్చినట్లుగా మధ్యంతర భృతిని 27 శాతానికి పెంచారు జగన్. ఆ తర్వాత ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య గ్యాప్ ఏర్పడిరది. తమ ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఉద్యోగ సంఘ నాయకులు ఆరోపణలు మొదలు పెట్టారు. ఈ వివాదం 2022లో ఇచ్చిన పీఆర్సీతో మరింత ముదిరింది. మధ్యంతర భృతి కంటే ఫిట్‌మెంట్ తగ్గించి, బలవంతంగా వేతన సవరణ అమలు చేశారు. డీఏల బకాయిలు కొండలా పేరుకుపోయాయి. డీఏ బకాయిల కింద ప్రతీ ఉద్యోగికి ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు బాకీ ఉందని ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. సంక్షేమ కార్యక్రమాలు, కరోనా వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గడం, రాష్ట్ర విభజన కష్టాల వల్ల ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని ప్రభుత్వం అంటోంది. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సీపీఎస్ రద్దుపై ఎప్పటికప్పుడు చర్చలు జరిగాయి కానీ ఫలితాలు రాలేదు. ఇన్ఛార్జ్ లు గొట్టంగాళ్లంటూ సంచలన వ్యాఖ్యలు పట్టభద్ర ఎన్నికల్లో ఝలక్ ఇటీవల జరిగిన పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ మూడు స్థానాలను కోల్పోవడంతో తెలుగుదేశానికి కొత్త ఉత్సాహం వచ్చింది. ఉద్యోగులు, పట్టభద్రులు తమవైపే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో అధికారం ఖాయమని నిర్ణయానికి వచ్చేసింది టీడీపీ. ఆ పార్టీ అనుకూల మీడియా అయితే మరో అడుగు ముందుకు వేసి మూడు ఎమ్మెల్సీ స్థానాల ఓట్లతో బేరీజు వేసుకుంటే తెలుగుదేశానికి కనీసం 110 స్థానాలు వస్తాయని ఢంకా భజాయించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలే లక్ష్యంగా బుధవారం జరిగిన మంత్రి మండలి భేటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మామూలుగానే వైసీపీ అనుకూల మీడియా ఉద్యోగులకు గొప్ప మేలు జరిగిందని రాయగా, టీడీపీకి అనుకూలంగా ఉన్న మీడియా మాత్రం దగా అని ఆరోపించింది. తన పార్టీకి, ప్రభుత్వానికి దూరమైన ఉద్యోగ వర్గాన్ని దగ్గర చేసుకోవాలన్న లక్ష్యంతో జగన్ సంధించిన గూగ్లీ ఎంతమేరకు తన లక్ష్యాన్ని సాధిస్తుందో చూడాలి. 2024 ఎన్నికల్లో ఉద్యోగులు ఓట్లు కీలకంగా మారాయన్న మాట మాత్రం ఎవరూ కాదనలేని నిజం.

# ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్










**296 పరుగులకు టీమిండియా ఆలౌట్**

**అర్థ సెంచరీలతో ఆదుకున్న శార్దూల్,రహానే**

లండన్,జూన్9(తీన్మార్ న్యూస్) : ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో టీం ఇండియా తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి భారత బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. 69.4 ఓవర్ల వద్ద భారత జట్టు 296 పరుగులు చేసి ఆలౌట్ అయింది. మహ్మద్ షమీ ఔట్ కావడంతో భారత్ ఆలౌట్ అయింది. ఆసీస్ బౌలర్ స్టార్క్ బౌలింగ్‌లో అలెక్స్ కారీకి క్యాచ్ ఇచ్చి మహ్మద్ షమీ వెనుదిరిగాడు. మహ్మద్ షమీ 11 బంతుల్లో 13 పరుగులు చేశాడు. భోజన విరామ సమయం అనంతరం రెండో సెషన్ ప్రారంభమైన వెంటనే టీం ఇండియా రెండో ఓవర్లలో 7 వికెట్ కోల్పోయింది. 61.6 ఓవర్ వద్ద అజింక్య రహానే ఔటయ్యాడు. 129 బంతుల్లో 89 పరుగులు చేశాడు. లంచ్ తర్వాత కమిన్స్ బౌలింగ్‌లో రహానే 89 పరుగుల వద్ద ఔటయ్యాడు. అజింక్య రహానే సెంచరీ పూర్తి చేస్తాడనుకున్న అభిమానుల ఆశలపై బౌలర్ కమిన్స్ నీళ్లు చల్లాడు. కమిన్స్ వేసిన బౌలింగ్‌లో కామెరూన్ గ్రీన్ క్యాచ్ పట్టుకోవడంతో అజింక్య రహానే వెనుదిరిగాడు. టీం ఇండియా జట్టు స్కోర్ 270 పరుగులు దాటడంతో ఫాలోఆన్ గండం తప్పింది. అర్థ సెంచరీతో శార్దూల్ ఠాకూర్ భారత్‌ను ఆదుకున్నాడు. 68.4 ఓవర్ వద్ద భారత్ 9వ వికెట్ కోల్పోయింది. భోజన విరామ సమయానికి 60 ఓవర్లలో టీం ఇండియా 6 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసింది. రహానే, శార్దూల్ ఠాకూర్ సెంచరీ భాగస్వామ్యంతో భారత్ స్కోర్ 260 దాటేలా చేశారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులు చేయగా.. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్ ఆడిన భారత్ 69.4 ఓవర్లలో కేవలం 296 పరుగులు చేసి మూడోరోజు లంచ్ బ్రేక్ తర్వాత కాపేపటికే ఆలౌట్ అయ్యింది. ఆస్ట్రేలియా జట్టుకు 173 పరుగుల భారీ ఆధిక్యాన్ని కట్టబెట్టింది. భారత బ్యాటర్లలో అజింక్య రహానే, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్ మాత్రమే రాణించారు. మిగతా వాళ్లంతా విఫలమయ్యారు. కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్, చటేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లీ ఇలా క్రీజులోకి వచ్చి అలా పెవిలియన్‌కు వెళ్లారు. టాప్ ఆర్డర్ కుప్పకూలడంతో.. రహానే, జడేజా ఇద్దరూ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు.




## హాఫ్ సెంచరీ...సెంచరీ మిస్ అయిన రహానే

ఓవల్,జూన్9(ఆర్ఎన్ఎ): అజింక్య రహానే ఆసీస్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటున్నాడు. పేస్ అటాక్‌తో అదరగొడుతున్న ఆసీస్ బౌలర్లను.. రహానే తన డిఫెన్స్ బ్యాటింగ్ శైలితో అడ్డుకుంటున్నాడు. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ÷నైల్ తొలి ఇన్నింగ్స్‌లో రహానే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. 92 బంతుల్లో అతను 52 రన్స్ చేశాడు. కమ్మిన్స్ బౌలింగ్‌లో వరుసగా ఫోర్, సిక్స్ కొట్టి రహానే తన ఖాతాలో హాఫ్ సెంచరీ వేసుకున్నాడు. ఇవాళ ఉదయం భరత్ ఔటయ్యాడు. ఇండియా 49 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 209 రన్స్ చేసింది. రహానే 62, శార్దూల్ 16 రన్స్‌తో ఆడుతున్నారు.

## టెస్ట్ క్రికెట్‌లో రాణించలేక పోతున్న కోహ్లీ




న్యూఢిల్లీ,జూన్9(తీన్మార్ న్యూస్) :

విరాట్ కోహ్లీ, చటేశ్వర్ పుజారా భారత క్రికెట్ జట్టుకు ఎంతో విలువైన ఆటగాళ్లు. కోహ్లీ అన్ని ఫార్మాట్లలో తన సత్తా చాటుతుండగా.. పుజారా టెస్టు క్రికెట్‌కు ఎంతో ప్రత్యేకమైన ఆటగాడు. అయితే, ఈ ఇద్దరు బ్యాటర్‌లు గత మూడేళ్లుగా టెస్టు క్రికెట్‌లో పెద్దగా రాణించలేకపోతున్నారు. 2020 నుంచి ఇప్పటివరకు వారి గ్రాఫ్ వరుసగా పడిపోతూ వస్తున్నది. ప్రస్తుతం లండగన్‌లోని ఓవల్ స్టేడియంలో భారత్ –ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా ఈ ఆటగాళ్లిద్దరూ విఫలమయ్యారు. ఇద్దరూ కేవలం 14 చొప్పున పరుగులు చేసి పెవిలియన్‌కు వెళ్లిపోయారు. ఇలాంటి ఆటతీరు వల్లే ఈ ఇద్దరు క్రికెటర్‌ల బ్యాటింగ్ సగటులు రోజురోజుకు పడిపోతున్నాయి. టెస్టుల్లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ సగటు 2020లో 53.62గా ఉండేది. కానీ ఇప్పుడది 48.72కు పడిపోయింది. అదేవిధంగా పుజారా బ్యాటింగ్ సగటు కూడా 2020లో 48.66గా ఉండేది. కానీ ఈ మధ్యకాలంలో పేలవమైన ఆటతీరుతో ఇప్పుడది 43.70కు దిగజారింది.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM